


# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | గురువారం 27-08-2026 | సంపుటి - 31 | సంచిక - 94 | రూ : 4 | పేజీలు: 8


# రాష్ట్ర క్రీడాభివృద్ధికి ముందడుగు

## కొరియన్ నేషనల్ స్పోర్ట్స్ వర్సిటీతో తెలంగాణ ఒప్పందం

- ప్రపంచస్థాయి క్రీడా మౌలిక వసతులు, శిక్షణలో అందనున్న సహకారం
- దేశానికి గర్వకారణంగా నిలిచే అథ్లెట్లను తీర్చిదిద్దడమే ప్రజాప్రభుత్వ సంకల్పం: సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్: రాష్ట్రంలో క్రీడాభివృద్ధికి కీలక ముందడుగు పడిందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఒలింపిక్స్‌లో రాష్ట్ర క్రీడాకారులు ప్రతిభ చాటడానికి ఇది దోహదపడుతుందని తెలిపారు. కొరియన్ నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీ (కేఎన్ఎస్‌యూ)తో 'యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ విశ్వవిద్యాలయం అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకుంది. దక్షిణ కొరియాలోని సియోల్‌లో తాజాగా కేఎన్ఎస్‌యూ ప్రతినిధుల బృందం.. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ బృందం ఒప్పందంపై సంతకాలు చేశాయి. ఇందులో భాగంగా ప్రపంచస్థాయి క్రీడా మౌలిక వసతులు, ప్రతిభ, శిక్షణ వంటి అంశాల్లో తెలంగాణకు కేఎన్ఎస్‌యూ సహకారం అందించనుంది. ఈ ఒప్పందం ఐదేళ్లపాటు అమల్లో ఉంటుంది. పరస్పర అంగీకారంతో పునరుద్ధరించుకోవచ్చు. ఒప్పందంలో భాగంగా అకడమిక్ కార్యక్రమాలు, పాఠ్య ప్రణాళికల అభివృద్ధి, విద్యా నాణ్యత పెంపు వంటి అంశాల్లో రెండు సంస్థలు కలిసి పనిచేస్తాయి. అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు, వృత్తి నిపుణుల పరస్పర మార్పిడికి అవకాశం కల్పించనున్నారు. క్రీడలకు సంబంధించిన పరిశోధనలు, పరిశోధనా పత్రాల ప్రచురణ వంటి వాటిలో కలిసి పని చేయనున్నారు.

**2024లో సీఎం పర్యటనతో పడిన అడుగులు...**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 2024 ఆగస్టులో దక్షిణ కొరియా పర్యటనలో భాగంగా కొరియన్ నేషనల్ స్పోర్ట్స్ విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. పారిస్ ఒలింపిక్స్‌లో దక్షిణ కొరియా సాధించిన 32 పతకాలలో కేఎన్ఎస్‌యూలో శిక్షణ పొందిన క్రీడాకారుల భాగస్వామ్యమే ఎక్కువగా ఉంది. ఈ సందర్భంగా సీఎం ఆ క్రీడాకారులను అభినందించారు. తెలంగాణ యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ విశ్వవిద్యాలయానికి సాంకేతిక భాగస్వాములుగా ఉండాలని ఈ **తరువాయి 2లో**



# నిద్రలోనే తెల్లారిన బతుకులు!

- కంటైనర్ లారీని ఢీకొట్టిన ప్రయివేటు ట్రావెల్ బస్సు
- ఆరుగురు మృతి.. 14మందికి తీవ్రగాయాలు
- నుజ్జునుజ్జయిన మృతదేహాలు
- కోదాడ మండలం ద్వారకుంట వద్ద ఘటన

కోదాడ టౌన్: రోడ్డుపై డివైడర్‌ను ఢీకొట్టి ఆగిన ఐరన్ రాడ్ల కంటైనర్‌ను ఎదురుగా వస్తున్న బస్సు బలంగా గుద్దడంతో ఆరుగురు ప్రయాణికులు మృతిచెందారు. మరో 14 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఆ సమయంలో ప్రయాణికులంతా గాఢ నిద్రలో ఉన్నారు. బస్సులో ఇరుక్కుపోయిన వారిని స్థానికులు బయటకు తీశారు. ఈ విషాదకర ఘటన సూర్యాపేట జిల్లా కోదాడ మండలం ద్వారకుంట వద్ద 65వ నంబర్ జాతీయ రహదారిపై బుధవారం తెల్లవారుజామున 5 గంటల సమయంలో జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. హైదరాబాద్ నుంచి ఏలూరు వైపు 42 మంది ప్రయాణికులతో వెళ్తున్న ప్రయివేట్ ట్రావెల్ బస్సు ద్వారకుంట

**తరువాయి 2లో**

### ఏఐతో మానవ సమాజానికి

# భారీ ప్రమాదం పొంచి ఉంది

- ఏఐ పట్ల ప్రభుత్వాలు అప్రమత్తం కావాలన్న బిల్ గేట్స్
- కొన్ని రంగాలు మాత్రమే మానవులకు ఉపాధిని ఇవ్వగలవని అంచనా
- ఉపాధి రంగంలో తీవ్ర సంక్షోభం రానుందని ఆందోళన



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వేగంగా విస్తరిస్తున్న తరుణంలో మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ అంతర్జాతీయ సమాజానికి తీవ్ర హెచ్చరికలు చేశారు. ప్రభుత్వాలు గనుక త్వరితగతిన అప్రమత్తమై నిబంధనలు తీసుకురాకపోతే మానవ సమాజానికి భారీ ప్రమాదం పొంచి ఉందని హెచ్చరించారు. గత సాంకేతిక విప్లవాలు ఉద్యోగ అవకాశాలను పెంచినప్పటికీ, ఏఐ విప్లవం మాత్రం అందుకు పూర్తి భిన్నమైనదని గేట్స్ స్పష్టం చేశారు. ఏఐ వల్ల అనేక ఉద్యోగాలు శాశ్వతంగా కనుమరుగైపోతాయని, కేవలం **తరువాయి 2లో**

# నేపాల్‌లో జల విలయం..

## ప్రధాని బాలేన్ షాతో మాట్లాడిన మోదీ



- నేపాల్‌ను ముంచెత్తిన ఆకస్మిక వరదలు
- 105 మంది భారతీయులు సహా 384 మంది పర్యాటకులు గల్లంతు
- సహాయక చర్యలు ముమ్మరం
- నేపాల్ ప్రధానితో ఫోన్‌లో మాట్లాడిన మోదీ, సాయానికి సిద్ధమని ప్రకటన

2లో

# 'ఐఆర్‌సీటీసీ'తో

## 70 శాతం యూజర్లకు తిప్పలు.. సర్వేలో షాకింగ్ నిజాలు!




### దేశంలో హెచ్1ఎన్1 విజృంభణ..

# మళ్లీ మాస్కులు ధరించాల్సిందేనా?

- రోజంతా మాస్క్ ధరించాల్సిన అవసరం లేదంటున్న డాక్టర్లు
- రద్దీ, గాలి ప్రసరణ లేని ప్రదేశాల్లో మాస్క్ ధరించడం మంచిదని సూచన
- అనారోగ్యంగా ఉంటే ఇంట్లోనే ఉండటం ఉత్తమమని సలహా
- బయటకు వెళ్లాల్సి వస్తే మాస్క్ ధరించాలని సూచన
- వృద్ధులు, చిన్నారులు, గర్భిణులు మరింత అప్రమత్తంగా ఉండాలని సలహా



దేశంలోని పలు ప్రాంతాల్లో హెచ్1ఎన్1 కేసులు పెరుగుతున్న నేపథ్యంలో బయటకు వెళ్లేటప్పుడు మాస్క్ ధరించాలా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ప్రతి ఒక్కరూ రోజంతా మాస్క్ ధరించాల్సిన అవసరం లేదని వైద్యులు చెబుతున్నారు. రద్దీగా ఉండే మెట్రోలు, ఆసుపత్రులు, కిక్కిరిసిన వెయిటింగ్ రూమ్‌లు, గాలి ప్రసరణ సరిగా లేని ఇండోర్ ప్రాంతాల్లో మాస్క్ ఉపయోగించడం అదనపు రక్షణ అందిస్తుంది. ముఖ్యంగా జ్వరం, దగ్గు, గొంతునొప్పి, ఒళ్లు నొప్పులు వంటి లక్షణాలున్న వారు ఇతరులకు దూరంగా ఉండటంతో పాటు బయటకు

**తరువాయి 2లో**

# పేపర్ లీక్ ఆరోపణలు..

## మహారాష్ట్ర డ్రగ్ ఇన్‌స్పెక్టర్ రిక్రూట్‌మెంట్ రద్దు

- పేపర్ లీక్ ఆరోపణలతో డ్రగ్ ఇన్‌స్పెక్టర్ గ్రూప్-బి పరీక్ష రద్దు
- మొత్తం రిక్రూట్‌మెంట్ ప్రక్రియను రద్దు చేసిన మహారాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్
- ప్రశ్నపత్రాన్ని రూ.40 లక్షలకు అమ్మారని ప్రతిపక్షాల ఆరోపణ
- విషయాన్ని తీవ్రంగా పరిగణించిన సీఎం.. సమగ్ర దర్యాప్తునకు హామీ
- ఇది అభ్యర్థుల పోరాట విజయమన్న కాంగ్రెస్ నేత




మహారాష్ట్రలో ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారం కలకలం సృష్టించడంతో మహారాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఎంపీఎస్‌సీ) కీలక నిర్ణయం తీసుకుంది. డ్రగ్ ఇన్‌స్పెక్టర్ గ్రూప్‌బి పోస్టుల భర్తీకి సంబంధించి చేపట్టిన నియామక ప్రక్రియను రద్దు చేస్తున్నట్లు బుధవారం ప్రకటించింది. ఈ ఏడాది మార్చిలో నిర్వహించిన ఈ పరీక్షలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై చేపట్టిన ప్రాథమిక విచారణ అనంతరం ఈ మేరకు చర్యలు తీసుకుంది. ఈ పరీక్ష ప్రశ్నపత్రాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఏజెంట్ల ద్వారా ఒక్కో అభ్యర్థికి రూ. 40 లక్షల చొప్పున

**తరువాయి 2లో**

### బెంగళూరు విమానంలో కలకలం

# టిష్యూ పేపర్‌పై 'బాంబు' అని రాసిన నోట్




- లక్నో-బెంగళూరు ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు
- ల్యాండింగ్‌కు ముందు టాయిలెట్‌లో బాంబు నోట్ గుర్తింపు
- విమానం సేఫ్ ల్యాండింగ్... ప్రయాణికులను దించిన అధికారులు
- తనిఖీల్లో ఉత్తిదేనని తేల్చిన బాంబ్ స్క్వాడ్

లక్నో నుంచి బెంగళూరుకు వస్తున్న ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు రావడం తీవ్ర కలకలం సృష్టించింది. విమానం ల్యాండ్ కావడానికి మరికొద్ది నిమిషాల ముందు ఈ విషయం వెలుగులోకి వచ్చింది. సమాచారం అందుకున్న అధికారులు వెంటనే అప్రమత్తమై తనిఖీలు చేపట్టారు. చివరికి అది కేవలం వట్టి బెదిరింపు అని తేలడంతో ప్రయాణికులు, విమాన సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. బుధవారం ఉదయం ఇండిగో విమానం (6E231) బెంగళూరులో ల్యాండ్ అయ్యేందుకు సిద్ధమవుతుండగా, విమానంలోని టాయిలెట్ వద్ద ఉన్న ఒక టిష్యూ పేపర్‌పై 'బాంబు' అని రాసి ఉండటాన్ని క్యాబిన్ సిబ్బంది గుర్తించారు. వెంటనే వారు పైలట్‌ను అప్రమత్తం చేయగా, ఆయన ఎయిర్

**తరువాయి 2లో**

# రాష్ట్ర క్రీడాభివృద్ధికి ముందడుగు

హైదరాబాద్: రాష్ట్రంలో క్రీడాభివృద్ధికి కీలక ముందడుగు పడిందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఒలింపిక్స్‌లో రాష్ట్ర క్రీడాకారులు ప్రతిభ చాటడానికి ఇది దోహదపడుతుందని తెలిపారు. కొరియన్ నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీ(కేఎన్ఎస్‌యూ)తో 'యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ విశ్వవిద్యాలయం అవగాహన ఒప్పందం(ఎంవోయూ) కుదుర్చుకుంది. దక్షిణ కొరియాలోని సియోల్‌లో తాజాగా కేఎన్ఎస్‌యూ ప్రతినిధుల బృందం.. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ బృందం ఒప్పందంపై సంతకాలు చేశాయి. ఇందులో భాగంగా ప్రపంచస్థాయి క్రీడా మౌలిక వసతులు, ప్రతిభ, శిక్షణ వంటి అంశాల్లో తెలంగాణకు కేఎన్ఎస్‌యూ సహకారం అందించనుంది. ఈ ఒప్పందం ఐదేళ్లపాటు అమల్లో ఉంటుంది. పరస్పర అంగీకారంతో పునరుద్ధరించుకోవచ్చు. ఒప్పందంలో భాగంగా అకడమిక్ కార్యక్రమాలు, పాఠ్య ప్రణాళికల అభివృద్ధి, విద్యా నాణ్యత పెంపు వంటి అంశాల్లో రెండు సంస్థలు కలిసి పనిచేస్తాయి. అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు, వృత్తి నిపుణుల పరస్పర మార్పిడికి అవకాశం కల్పించనున్నారు. క్రీడలకు సంబంధించిన పరిశోధనలు, పరిశోధనా పత్రాల ప్రచురణ వంటి వాటిలో కలిసి పని చేయనున్నారు.

**శ్ర 2024లో సీఎం పర్యటనతో పడిన అడుగులు...**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 2024 ఆగస్టులో దక్షిణ కొరియా పర్యటనలో భాగంగా కొరియన్ నేషనల్ స్పోర్ట్స్ విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. పారిస్ ఒలింపిక్స్‌లో దక్షిణ కొరియా సాధించిన 32 పతకాలలో కేఎన్ఎస్‌యూలో శిక్షణ పొందిన క్రీడాకారుల భాగస్వామ్యమే ఎక్కువగా ఉంది. ఈ సందర్భంగా సీఎం ఆ క్రీడాకారులను అభినందించారు. తెలంగాణ యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ విశ్వవిద్యాలయానికి సాంకేతిక భాగస్వాములుగా ఉండాలని ఈ సందర్భంగా కేఎన్ఎస్‌యూ ప్రతినిధులను సీఎం ఆహ్వానించారు. స్పోర్ట్స్ సైన్స్ సెంటర్, స్పోర్ట్స్ మెడిసిన్ సెంటర్‌తోపాటు 12 రకాల క్రీడా అకాడమీల ఏర్పాటు గురించి చర్చించారు. ఇందులో భాగంగా రాష్ట్రంతో భాగస్వామ్యం కోసం దక్షిణ కొరియా అధ్యక్షుడు, కేఎన్ఎస్‌యూ ప్రతినిధులతో సీఎం ప్రత్యేకంగా చర్చలు జరిపారు. ఆ సమయంలో సీఎం రేవంత్‌రెడ్డి జరిపిన చర్చలు ఇప్పుడు సఫలం అయ్యాయి. దీనిపై బుధవారం 'ఎక్స్'లో ముఖ్యమంత్రి స్పందించారు.

*** క్రీడా భాగస్వామ్యంలో ముఖ్య వారధి: సీఎం రేవంత్‌రెడ్డి**

"ఈ కీలకమైన ఒప్పందాన్ని ముందుకు తీసుకెళ్తున్న రాష్ట్ర క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి, అధికారులకు అభినందనలు. 2024లో దక్షిణ కొరియాలో పర్యటించి 'కొరియన్ నేషనల్ స్పోర్ట్స్ విశ్వవిద్యాలయం'తో జరిపిన చర్చలు ఇప్పుడు ఫలవంతం అయ్యాయి. క్రీడా భాగస్వామ్యంలో ఇది ముఖ్యవారధిగా ఉంటుంది. ఒలింపిక్స్ వేదిక దిశగా తెలంగాణలోని గ్రామాలు, పట్టణాలు ప్రయాణానికి సిద్ధమవుతున్నాయి. 2036 ఒలింపిక్స్‌ను దృష్టిలో ఉంచుకుని దేశానికి గర్వకారణంగా నిలిచే అథ్లెట్లను తీర్చిదిద్దడమే ప్రజాప్రభుత్వ సంకల్పం" అని సీఎం పేర్కొన్నారు.

*** క్రీడారంగానికి మైలు రాయి: మంత్రి శ్రీహరి**

"కేఎన్ఎస్‌యూతో యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ వర్సిటీ ఒప్పందం కుదుర్చుకోవడం తెలంగాణ క్రీడా రంగానికి ఒక మైలురాయి. అంతర్జాతీయ వేదికలకు మరింత చేరువ కానున్నాం" అని మంత్రి వాకిటి శ్రీహరి వెల్లడించారు.

# నిద్రలోనే తెల్లారిన బతుకులు!

కోదాడ టౌన్: రోడ్డుపై డివైడర్‌ను ఢీకొట్టి ఆగిన ఐరన్ రాడ్ల కంటైనర్‌ను ఎదురుగా వస్తున్న బస్సు బలంగా గుద్దడంతో ఆరుగురు ప్రయాణికులు మృతిచెందారు. మరో 14 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఆ సమయంలో ప్రయాణికులంతా గాఢ నిద్రలో ఉన్నారు. బస్సులో ఇరుక్కుపోయిన వారిని స్థానికులు బయటకు తీశారు. ఈ విషాదకర ఘటన సూర్యాపేట జిల్లా కోదాడ మండలం ద్వారకుంట వద్ద 65వ నంబర్ జాతీయ రహదారిపై బుధవారం తెల్లవారుజామున 5 గంటల సమయంలో జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. హైదరాబాద్ నుంచి ఏలూరు వైపు 42 మంది ప్రయాణికులతో వెళ్తున్న ప్రయివేట్ ట్రావెల్ బస్సు ద్వారకుంట సమీపానికి చేరుకోగానే, ఎదురుగా వస్తున్న కంటైనర్ లారీ అకస్మాత్తుగా అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొన్నది. ఈ క్రమంలో అటువైపు నుంచి వేగంగా వస్తున్న ప్రయివేట్ ట్రావెల్స్ బస్సు ఆ లారీని బలంగా ఢీకొనడంతో బస్సు ముందుభాగం నుజ్జునుజ్జయింది. లారీలోని ఐరన్ రాడ్లు బస్సులోకి దూసుకుని రావడంతో ప్రమాద తీవ్రత ఎక్కువైంది. ప్రయాణికులంతా గాఢనిద్రలో ఉండటంతో అసలేం జరుగుతుందో తెలుసుకునే పరిస్థితి లేకపోయింది. బస్సులోనే ఆరుగురు మృతిచెందారు. మృతులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన సురవరపు షకీనా(24)(విజయవాడ), యాసరపు చిన్ని (31)(ప్రొద్దుటూరు), బొల్లిపంగు మేరీ జోష్నా (29)(విజయవాడ), చెన్నకేశవుల నాగేంద్రబాబు (31)(విజయవాడ), భావన(25), పిడికిటి లక్ష్మీ (25)గా గుర్తించారు. మరో 14మందికి గాయాలయ్యాయి.

# దేశంలో హెచ్1ఎన్1 విజృంభణ.. మళ్లీ మాస్కులు ధరించాల్సిందేనా?

(మొదటిపేజీ తరువాయి)

వెళ్లాల్సి వస్తే మాస్క్ ధరించాలని సూచిస్తున్నారు. హెచ్1ఎన్1 శ్వాసకోశ కణాల ద్వారా వ్యాపిస్తుంది. అందువల్ల గాలి ప్రసరణ బాగా ఉండే ప్రదేశాలతో పోలిస్తే రద్దీగా, మూసి ఉన్న ప్రాంతాల్లో వైరస్ వ్యాప్తి ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. అధిక రక్షణ కోసం సరైన విధంగా అమర్చిన ఎన్95 మాస్క్ ఉపయోగపడుతుంది. అయితే మాస్క్ ధరించడం మాత్రమే పూర్తి రక్షణ కాదని, అనారోగ్యంగా ఉన్నప్పుడు ఇంట్లోనే ఉండటం, గదుల్లో గాలి ప్రసరణ మెరుగుపరచడం, దగ్గు తుమ్ముల సమయంలో జాగ్రత్తలు తీసుకోవడం, చేతులు శుభ్రంగా ఉంచుకోవడం వంటి చర్యలు కూడా ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. వృద్ధులు, చిన్నారులు, గర్భిణులు, దీర్ఘకాలిక అనారోగ్యాలతో ఉన్నవారు హెచ్1ఎన్1 విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలి. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, తీవ్ర బలహీనత, నిరంతర అధిక జ్వరం, ఆక్సిజన్ స్థాయిలు పడిపోవడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి. ప్రస్తుతం హెచ్1ఎన్1 కేసుల పెరుగుదల కొత్త మహమ్మారికి సంకేతం కాదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ప్రజలు భయపడకుండా పరిస్థితిని బట్టి మాస్క్, పరిశుభ్రత, గాలి ప్రసరణ వంటి జాగ్రత్తలను పాటించాలని సూచిస్తున్నారు.

# బెంగళూరు విమానంలో కలకలం టిష్యూ పేపర్‌పై 'బాంబు' అని రాసిన నోట్

(మొదటిపేజీ తరువాయి)

ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ) అధికారులకు సమాచారం అందించారు. ఉదయం 9:40 గంటల సమయంలో విమానం సురక్షితంగా ల్యాండ్ అయిన వెంటనే, ముందుజాగ్రత్త చర్యగా దానిని విమానాశ్రయంలోని ఒక ప్రత్యేక ప్రదేశానికి తరలించారు. ప్రయాణికులను, సిబ్బందిని సురక్షితంగా కిందకు దించిన అనంతరం, సీఐఎస్ఎఫ్ బాంబ్ డిటెక్షన్ అండ్ డిస్పోజల్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో కలిసి విమానం అంతటా క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. క్యాబిన్, సీట్లు, ఓవర్‌హెడ్ కంపార్ట్‌మెంట్లు, టాయిలెట్లతో సహా విమానంలోని అన్ని భాగాల్లో సోదాలు నిర్వహించినప్పటికీ, ఎలాంటి పేలుడు పదార్థాలు, అనుమానాస్పద వస్తువులు లభించలేదు. దీంతో అది ఆకతాయిల పనేనని నిర్ధారించుకున్న అధికారులు, విమానాన్ని తిరిగి కార్యకలాపాలకు అనుమతించారు. ఆ నోట్ ఎవరు రాశారనే అంశంపై అధికారులు ప్రస్తుతం దర్యాప్తు జరుపుతున్నారు.

# ఏఐతో మానవ సమాజానికి భారీ ప్రమాదం పొంచి ఉంది

(మొదటిపేజీ తరువాయి)

కొన్ని రంగాలు మాత్రమే మానవులకు ఉపాధిని ఇవ్వగలవని తెలిపారు. ఏఐ కోడింగ్ సామర్థ్యాలు తనను ఎంతగానో ఆశ్చర్యపరిచాయని, నిపుణులైన మనుషుల కంటే మెరుగ్గా పనిచేస్తున్న ఈ సాంకేతికత వల్ల సమీప భవిష్యత్తులోనే ఉపాధి రంగంలో తీవ్ర సంక్షోభం రానుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఏఐ కంపెనీలు దీనివల్ల వచ్చే ముప్పును తక్కువ చేసి చూపిస్తున్నాయని, పెట్టుబడులు తగ్గిపోతాయనే భయంతో అసలు ఆందోళనలను బహిరంగంగా అంగీకరించడం లేదని విమర్శించారు. మనుషుల ఉపాధిని కాపాడేందుకు గేట్స్ కొన్ని సంచలనాత్మక ప్రతిపాదనలు చేశారు. ఏఐ, రోబోలను ఉపయోగిస్తూ మనుషులను ఉద్యోగాల నుంచి తొలగించే కంపెనీలపై ప్రత్యేక పన్ను (Robot/AI Tax) విధించాలని, ఆ ఆదాయంతో ఉద్యోగాలు కోల్పోయిన వారికి పునరావాసం కల్పించాలని సూచించారు. అలాగే కొన్ని రంగాలను కేవలం "మనుషులకు మాత్రమే పరిమితం" (Human Reserved) చేయాలని... ఉదాహరణకు వైద్యరంగంలో రోగికి వ్యాధి వివరాలు చెప్పడం లేదా కేర్ గివింగ్ వంటి బాధ్యతలను మనుషులే నిర్వహించేలా చట్టాలు తేవాలని ప్రతిపాదించారు. అంతేకాకుండా, జీవాస్త్రాలు లేదా కొత్త రకం రసాయన ఆయుధాలను అభివృద్ధి చేసేందుకు ఏఐని దుర్వినియోగం చేసే ప్రమాదం ఉందంటూ హెచ్చరించారు. అణు ఆయుధాలు, అంతర్జాతీయ విమానయానానికి ఉన్నట్లే ఏఐ వినియోగం, నియంత్రణ కోసం ప్రపంచవ్యాప్తంగా కఠినమైన ఒప్పందాలు, పర్యవేక్షణ సంస్థలు ఏర్పాటు కావాలని సూచించారు.

# నేపాల్‌లో జల విలయం.. ప్రధాని బాలేన్ షాతో

(మొదటిపేజీ తరువాయి)

పొరుగు దేశం నేపాల్‌ను భారీ వరదలు ముంచెత్తాయి. రసువా ప్రాంతంలోని భోటే కోశీ నదిలో బుధవారం ఆకస్మికంగా సంభవించిన వరదల కారణంగా పెను విషాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో 100 మందికి పైగా భారతీయులతో సహా వందలాది మంది పర్యాటకులు గల్లంతయ్యారు. ఈ విపత్కర పరిస్థితుల్లో నేపాల్‌కు అండగా నిలుస్తామని భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. బుధవారం నేపాల్ ప్రధాని బాలేంద్ర షాతో ప్రధాని మోదీ ఫోన్‌లో మాట్లాడారు. వరదల కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపం తెలిపారు. నేపాల్‌కు అవసరమైన అన్ని రకాల మానవతా సాయం అందించేందుకు భారత్ సిద్ధంగా ఉందని ఆయన హామీ ఇచ్చారు. "ఈ కష్టకాలంలో నేపాల్ సోదర సోదరీమణులకు భారత ప్రజలు తోడుగా ఉంటారు. సహాయక చర్యల కోసం మన బృందాలు సమన్వయంతో పనిచేస్తున్నాయి" అని మోదీ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. నేపాల్ టూరిజం బోర్డు (ఎన్టీబీ) విడుదల చేసిన ప్రాథమిక నివేదిక ప్రకారం, ఈ వరదల్లో మొత్తం 384 మంది పర్యాటకులు గల్లంతయ్యారు. వీరిలో 105 మంది భారతీయులు, 93 మంది నేపాల్ పౌరులు, మిగిలిన వారు విదేశీయులు ఉన్నారు. గల్లంతైన విదేశీయులలో యూకే, ఆస్ట్రేలియా, అమెరికా, మలేషియా, దక్షిణాఫ్రికా, నెదర్లాండ్స్ దేశాలకు చెందిన వారు ఉన్నట్లు అధికారులు తెలిపారు. అయితే, ఈ సంఖ్య ప్రాథమికమైనదేనని, ట్రావెల్ ఏజెన్సీలు, స్థానిక అధికారులతో కలిసి వివరాలను ధ్రువీకరిస్తున్నామని ఎన్టీబీ స్పష్టం చేసింది. గల్లంతైన వారు తొమ్మిది వేర్వేరు ట్రావెల్ ఏజెన్సీల ద్వారా నేపాల్ పర్యటనకు వచ్చారని ప్రాథమిక సమాచారం. కాఠ్మండు టైమ్స్ కథనం ప్రకారం, ఈ దుర్ఘటనలో ఇప్పటివరకు ఏడుగురు మరణించినట్లు నిర్ధారణ అయింది. గల్లంతైన వారి ఆచూకీ కోసం అధికారులు, సహాయక బృందాలు ముమ్మరంగా గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి. సమాచారం లేదా సహాయం కోసం పర్యాటకులు, వారి కుటుంబ సభ్యుల కోసం నేపాల్ టూరిజం బోర్డు పలు ఎమర్జెన్సీ నంబర్లను (1234, 1144, 9851289445) జారీ చేసింది. వరద ప్రభావిత ప్రాంతాల్లోని పర్యాటకులు ఆందోళన చెందవద్దని, అధికారిక ప్రకటనలను అనుసరించాలని సూచించింది.

# పేపర్ లీక్ ఆరోపణలు..
## మహారాష్ట్ర డ్రగ్ ఇన్‌స్పెక్టర్ రిక్రూట్‌మెంట్ రద్దు

విక్రయించారని ప్రతిపక్ష ఎన్సీపీ (ఎస్పీ) ఎమ్మెల్యే రోహిత్ పవార్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ వ్యవహారం కమిషన్ దృష్టికి వచ్చినప్పటికీ, కేవలం ఒక్క అభ్యర్థికి మాత్రమే ప్రశ్నాపత్రం చేరిందని పేర్కొనడం సరికాదని ఆయన విమర్శించారు. ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ ఎంపీఎస్సీ ఛైర్మన్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మరోవైపు, ఈ అంశంపై తాను ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌ను కలిసి చర్చించానని బీజేపీ ఎమ్మెల్యే అభిమన్యు పవార్ వెల్లడించారు. పేపర్ లీకేజీని ముఖ్యమంత్రి తీవ్రంగా పరిగణించారని, దీనిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. పరీక్షకు ముందే ఒక అభ్యర్థికి ప్రశ్నపత్రం అందినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలడంతో, ఈ ఘటన తీవ్రతను పరిగణనలోకి తీసుకుని నియామక ప్రక్రియనే రద్దు చేస్తున్నట్లు ఎంపీఎస్సీ స్పష్టం చేసింది. కాగా, ఈ నిర్ణయాన్ని కాంగ్రెస్ శాసనసభాపక్ష నేత విజయ్ వడెట్టివార్ స్వాగతించారు. ఇది పేపర్ లీకేజీలకు వ్యతిరేకంగా పోరాడుతున్న అభ్యర్థులకు లభించిన విజయమని ఆయన అభివర్ణించారు.

# 'ఐఆర్‌సీటీసీ'తో 70 శాతం యూజర్లకు తిప్పలు.. సర్వేలో షాకింగ్ నిజాలు!

ఇండియన్ రైల్వే కేటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ (ఐఆర్‌సీటీసీ) వెబ్‌సైట్, యాప్‌ల ద్వారా టికెట్లు బుక్ చేసుకునే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్టు ఒక జాతీయ సర్వేలో వెల్లడైంది. లోకల్‌సర్కిల్స్ నిర్వహించిన ఈ సర్వే ప్రకారం, దాదాపు 70 శాతం మంది వినియోగదారులు సమస్యలను ఎదుర్కొంటున్నట్లు తేలింది. టికెట్లు బుక్ చేసే సమయంలో ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండానే తమ ఖాతాలు ఉన్నట్టుండి లాగౌట్ అవుతున్నాయని మెజారిటీ వినియోగదారులు ఫిర్యాదు చేశారు. సర్వేలో పాల్గొన్న వారిలో 42 శాతం మందికి ఈ సమస్య తరచుగా ఎదురవుతుండగా, 28 శాతం మంది అప్పుడప్పుడు ఇటువంటి అనుభవం ఎదురవుతోందని తెలిపారు. ఇలా అకస్మాత్తుగా లాగౌట్ అవ్వడం వల్ల అనుకున్న రైలులో బెర్తులు దొరక్కపోవడం లేదా నిర్దేశిత సీట్లను కోల్పోవాల్సి వస్తోందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే కాకుండా మరో ఐదు రకాల సమస్యలు కూడా యూజర్లను ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు ఈ సర్వే గుర్తించింది.

* వాటిలో ప్రధానంగా: నాగింగ్ (46 శాతం): టికెట్ బుకింగ్ లేదా రద్దు సమయంలో యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని లేదా వ్యక్తిగత సమాచారం అందించాలని పదేపదే ఒత్తిడి చేయడం.
* బాస్కెట్ స్నీకింగ్ (45 శాతం): వినియోగదారుల ప్రమేయం లేకుండానే ఇన్సూరెన్స్, విరాళాలు వంటి అదనపు రుసుములను గుట్టుచప్పుడు కాకుండా బిల్లులో చేర్చడం.
* డ్రిప్ ప్రైసింగ్ (43 శాతం): పన్నులు మినహా ఇతర ఛార్జీలను ముందుగా వెల్లడించకుండా, తుది చెల్లింపు సమయంలో మాత్రమే చూపించడం.
* బైట్ అండ్ స్విచ్ (38 శాతం): తొలుత ఎంచుకున్న రైలు, సీటుకు బదులుగా బుకింగ్ ప్రక్రియ ముగిసే సమయానికి మరొకటి కేటాయించడం.
* ఇంటర్‌ఫేస్ ఇంటర్‌ఫియరెన్స్ (31 శాతం): బుకింగ్ ప్రక్రియ కొనసాగుతున్నప్పుడు ఇతర ప్రమోషన్లు లేదా ప్రకటనలు అడ్డురావడం.
* దేశవ్యాప్తంగా 324 జిల్లాల్లోని 90,000 మందికి పైగా వినియోగదారుల నుంచి లోకల్‌సర్కిల్స్ ఈ వివరాలను సేకరించింది. వినియోగదారుల అనుభవాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో ఐఆర్‌సీటీసీ జులై మధ్యలో కొత్త వెబ్‌సైట్‌ను ప్రారంభించిన కొద్దికాలానికే ఈ సర్వే ఫలితాలు వెలువడటం గమనార్హం. ముఖ్యంగా రద్దీ సమయాల్లో టికెట్ బుకింగ్‌లో ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు ఇంకా కొనసాగుతున్నాయని ఈ సర్వే నివేదిక స్పష్టం చేస్తోంది.

# హైదరాబాద్ నుంచి నేపాల్ వెళ్లిన వారు సురక్షితం

- **బాధితులను రప్పిస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే పార్థసారథి**

హిమాలయ దేశం నేపాల్‌ను మెరుపు వరదలు ముంచెత్తాయి. ఈ ఆకస్మిక ప్రకృతి బీభత్సంలో ఇప్పటివరకు 95 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 500 మంది వరకు గల్లంతయ్యారు. ఇదే సమయంలో కైలాస మానసరోవర యాత్ర కోసం తెలుగు రాష్ట్రాల నుంచి వెళ్లిన యాత్రికుల భద్రతపై ఆందోళన నెలకొనగా, వారంతా క్షేమంగా ఉన్నట్లు తెలియడంతో కుటుంబసభ్యులు, అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. వివరాల్లోకి వెళితే, కైలాస మానసరోవర యాత్రకు హైదరాబాద్ నుంచి వెళ్లిన 156 మంది యాత్రికుల బృందం సురక్షితంగా ఉన్నట్లు సమాచారం అందింది. వరదల ప్రభావం లేని ప్రాంతంలో వారు క్షేమంగా ఉన్నారని అధికారులు తెలిపారు. వీరంతా చైనా సరిహద్దుకు సమీపంలో సురక్షితంగానే ఉన్నప్పటికీ, భారీ వర్షాలు, వరదల కారణంగా రోడ్డు మార్గాలు పూర్తిగా కొట్టుకుపోయాయి. దీంతో వారు ఉన్న ప్రాంతం నుంచి నేపాల్ రాజధాని కాఠ్మాండూ చేరుకోవడం కష్టతరంగా మారింది. తమను సురక్షితంగా స్వదేశానికి చేర్చేందుకు ప్రభుత్వం సహాయం చేయాలని వారు కోరుతున్నారు. వీరిలో, ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లా ఆదోనికి చెందిన యాత్రికులు కూడా ఉన్నారు. తాము ప్రస్తుతం చైనా భూభాగంలోని డార్చి ప్రాంతంలో ఓ హోటల్ లో ఉన్నామని, భూమికి 15 వేల అడుగుల ఎత్తులో ఉండడం వల్ల తమకేమీ వరద ముప్పులేదని తెలిపారు. అయితే, తాము సెప్టెంబరు 1న భారత్ తిరిగి రావాల్సి ఉందని, తమ వీసాలు ట్రావెల్ ఏజెన్సీ వద్ద ఉండడంతో ఎలా రావాలో అర్థం కావడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకున్న ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి వెంటనే స్పందించారు. ఆయన నేపాల్‌లో చిక్కుకున్న యాత్రికులతో ఫోన్‌లో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. వారిని సురక్షితంగా వెనక్కి తీసుకువచ్చేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వంతో సమన్వయం చేసి తగిన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.

# నేడు నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయండి



ప్రజాస్ఫూర్తి , కొత్తగూడెం : ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం టీజీఈ జేఏసీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నందు ధర్నా చౌక్‌లో ఉదయం 10 గంటలకు మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు టీజీఈ జేఏసీ జిల్లా చైర్మన్ అమరనేని రామారావు , కన్వీనర్ సంగం వెంకట పుల్లయ్య తెలిపారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీఆర్సీని వెంటనే అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను విడుదల చేయాలని ,సీపీఎస్ ను రద్దు చేసి ఓపీఎస్ ను అమలు చేయాలని , పెండింగ్ బిల్లులను ప్రతి నెలా విడుదల చేయాలని కోరుతూ మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు . మహా ధర్నాను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# కాలనీ అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర ఎంతో కీలకం

* **బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్**



కుత్బుల్లాపూర్, ప్రజాస్ఫూర్తి : కాలనీ అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర ఎంతో కీలకమని బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. కుత్బుల్లాపూర్ డివిజన్ రామకృష్ణ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం సభ్యులు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ని కుత్బుల్లాపూర్ లోని వారి నివాస కార్యాలయం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీ అభివృద్ధి వైపుగా సంక్షేమ సంఘం సభ్యులు పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులు రమేష్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు మొహమ్మద్ అబ్దుల్ వాహేద్, ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి, కోశాధికారులు లలిత, రమేష్, సభ్యులు నరసయ్య, సాగర్ రాములు, సాయిలు, డివిజన్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, సీనియర్ నాయకులు కిషోర్ చారి తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయత అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ



జీడిమెట్ల, ప్రజాస్ఫూర్తి : ఆత్మీయత అనుబంధానికి ప్రతీక అయిన రాఖీ పండుగను పురస్కరించుకొని బుధవారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద షాపూర్ నగర్ బ్రహ్మ కుమారీస్ సమాజ్ సభ్యులు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ని కలిసి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ రాఖీని కట్టారు.ఈ కార్యక్రమంలో రాజ్ యోగిని బీకె. జ్యోతి బహన్ జి, ఎస్ఆర్ నగర్ ఇంచార్జ్ బీకే. మంజుల, బీకే.నాందేవ్, బీకే.నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జన్మదిన వేడుకలు



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : బయ్యారం మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జూలకంటి సీతారాంరెడ్డి జన్మదిన వేడుకలు కాచంపల్లి గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,సర్పంచ్ ఆధ్వర్యంలో జూలకంటి సీతారాం రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పర్షిక రాజు మాట్లాడుతూ అందరి అభిమాన నాయకుడు ఆయన ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆ దేవుని ఆశీస్సులు ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బానోతు రాంబాబు,ఎస్ కే యూసఫ్,నునావత్ కిషన్, ఏర్ప సమ్మయ్య,బానోత్ రవి, ఇరప కరుణాకర్,ఇరప మహేష్,ఇరప నాగేంద్రబాబు, గుగులోతు జీవన్,భానోత్ వెంకటేష్,బానోత్ కౌశల్య,నునావత్ అమ్మి, ఇరుప సృజన,దారావత్ సోనా, కల్తీ కార్తిక్,తదిరులు పాల్గొన్నారు.

# ఎంపీ చామలనుకలిసిన శ్రీ మత్స్యగిరి గుట్ట దేవస్థానం పాలకవర్గం



వలిగొండ, ప్రజాస్ఫూర్తి : శ్రీ మత్స్యగిరిలక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం నూతన చైర్మన్ తుమ్మల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నూతన పాలకవర్గం బుధవారం భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ని కలిసి దేవస్థాన అభివృద్ధికి కృషి చేయాలని వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వెంకటయ్య ఆలయ ధర్మకర్తలు కూర వెంకన్న, ముత్యాలు , వెంకటేశం, కుమార్, ఇంకా ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బారికేడ్లను తొలగించి అన్ని బస్సులను బస్టాండ్ లోకి వచ్చే విధంగా చూడాలి

* **సిపిఐ డిమాండ్**



గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి : గరిడేపల్లి బస్టాండ్ ను ఆధునికరించటం సంతోషకరమైన విషయమని, దీనికి ఆర్టిసి వారిని సిపిఐ పార్టీ అభినందిస్తోందని,కానీ బస్టాండ్ ని ఆధునీకరించిన తర్వాత కోదాడ వైపు వెళ్తున్న బస్సులను మాత్రమే బస్ స్టాండ్ లోకి తెప్పిస్తున్నారని, అలాగా కాకుండా మిర్యాలగూడ వైపు వెళ్తున్న బస్సులను కూడా బస్టాండ్ లోకి రప్పించి ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చూడాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు ఆర్టీసీ అధికారులను కోరారు. సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో మిర్యాలగూడ వైపు వెళ్తున్న బస్సులను కూడా బస్టాండ్ లోకి రప్పించాలని అలాగే బస్టాండ్ లో కనీస మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో బస్టాండ్ ఎదురుగా ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ వైపు వెళ్తున్న బస్సులు బస్టాండ్లోకి రాకపోవడం వలన బస్సు దిగిన వాళ్ళు,మళ్ళీ బస్టాండ్ లోకి రావాలంటే ఇబ్బంది పడుతున్నారని బస్టాండ్ అన్నాక అన్ని వైపుల నుండి వెళ్లే బస్సులు బస్టాండ్ లోకి వచ్చి వెళ్లాల్సిన కనీస ధర్మం పాటించకుండా ఒకపక్క ఒకవైపు బస్సులు రావడం, మరోపక్క వెళ్లే బస్సులు రాకపోవడం వలన, ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని, ఈ విషయాన్ని ఆర్టీసీ అధికారులు గమనించి ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని,రోడ్ మధ్యన ఉన్న డివైడర్ లో అడ్డుగా పెట్టిన భారీకేడ్లు తొలగించి, కోదాడ వైపు వెళ్లే బస్సులను కూడా బస్టాండ్లకు రప్పించాలని ఆయన ఆర్టీసీ అధికారులను కోరారు. అలాగే బస్టాండ్ లో కనీసం మౌలిక వసతులు లేకపోవడం వలన ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని, ముఖ్యంగా మహిళ ప్రయాణికులు చాలా ఇబ్బంది పడుతున్నారని బస్టాండ్ లో బాత్రూంలు లేవని మంచినీటి వసతి లేదని తక్షణమే బాత్రూంలను, మంచి నీటి వసతిని కల్పించాలని ఆయన ఆర్టీసీ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య,ఏఐటియుసి జిల్లా కార్యదర్శి త్రిపురం సుధాకర్ రెడ్డి,సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు యడ్ల అంజన్ రెడ్డి, పోకల ఆంజనేయులు, పంగ సైదులు, ప్రతాని సైదులు, బొందయ్య, శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షునిగా మల్లేష్



కూసుమంచి, ప్రజా స్ఫూర్తి: ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) జిల్లా ఉపాధ్యక్షునిగా కూసుమంచి మండల పరిధిలోని, గైగోళ్ళపల్లి గ్రామానికి చెందిన గుండెపంగు మల్లేష్ ఎన్నికయ్యారు. ఈనెల 23, 24వ తేదీలలో సత్తుపల్లి పట్టణంలోని లక్ష్మీప్రసన్న గార్డెన్స్ లో రెండు రోజులపాటు జరిగిన ఏఐటీయూసీ జిల్లా 17వ మహాసభలలో ఈ ఎన్నిక జరిగినట్లు మల్లేష్ తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మల్లేష్ మాట్లాడుతూ.. ఏఐటియుసి ద్వారానే కార్మికులకు, కార్మికుల చట్టాలకు రక్షణ ఉంటుందని, భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలనీ పోరాడింది ఏఐటీయూసీ మాత్రమే అని అన్నారు. రాబోయే రోజులలో కార్మికుల హక్కులు, వారి పరిరక్షణ కోసం ఐక్య ఉద్యమాలు చేపడతామని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి ఎన్నుకున్నందుకు జిల్లాలో ఏఐటియుసి బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికుల పొట్ట గొట్టే సెంట్రలైజ్డ్ కిచెన్ విధానాన్ని రద్దు చేయాలని అన్నారు. ఈ ఎన్నికకు సహకరించిన ఏఐటియుసి రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి, సీపీఐ జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కాగా సీపీఐ సీనియర్ నాయకులు అమరజీవి కామ్రేడ్ సంగబత్తుల వెంకటరెడ్డి స్ఫూర్తితో మల్లేష్ 2010లో ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం ద్వారా ప్రస్థానం మొదలుపెట్టి సంఘంలో మండల, డివిజన్, జిల్లా బాధ్యతలు నిర్వర్తించి, అప్పటి సీపీఐ జిల్లా కార్యదర్శి భాగం హేమంతరావు సూచనల మేరకు సీపీఐ కూసుమంచి మండల కార్యదర్శిగా రెండు దఫాలుగా సేవలు అందించారు. ఈ సందర్భంగా మండలంలోని సీపీఐ, ప్రజా సంఘాల, కార్మిక సంఘాల నాయకులు మల్లేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో రోడ్లపై మురుగునీరు

* **పట్టించుకోని అధికారులు**





కుత్బుల్లాపూర్, ప్రజాస్ఫూర్తి : కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో రోడ్లపై మురుగునీరు ప్రవహిస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు. అధికారులకు ఎన్ని మార్లు సమస్యను వివరించిన పట్టించుకోవడం లేదని పలువురు అరోపిస్తున్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం మెయిన్ రోడ్ లో బస్ స్టాప్ వద్ద డ్రైనేజీ నీరు పొంగి పోర్లుతుందని, వెంటనే సమస్యను పరిష్కరించాలని సామాజిక పర్యావరణ ప్రేమికులు కోల రవీందర్ ముదిరాజ్ కోరారు. ఈ రోడ్డుపై నిత్యం వేలాది వాహనాలు తిరిగే ఈ రోడ్డు వాహనదారులకు, నరకయాతన,ట్రాఫిక్ పోలీసులకు తీరని బాధ కలుగుతుందన్నారు. ఈ రోడ్డు వెంట ఆరు నెలల నుండి వేసే పైపులైన్ కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో ప్రక్కన ఉన్న పాత డ్రైనేజీ లైన్ డ్యామేజ్ అవ్వడంతో ఈ సమస్య ఉత్పన్నమైందన్నారు. (సిఎంసి), సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్, అధికారులారా ఈ యొక్క సమస్యను పరిష్కరించాలన్నారు. గత ఏడాది కూడా రోడ్డు ఇటుపక్క నర్సాపూర్ టు బాలానగర్ వెళ్లే పక్క రోడ్ లో ( వర్షపు నీటి) కాలువ నిర్మాణంలో నెలల తరబడి నిర్లక్ష్యంతో ప్రజలు తిరగబడడంతో, పై అధికారుల ఒత్తిడితో పని పూర్తి చేసినాడు,)దీనితో ప్రతిరోజు,ఉదయం, సాయంత్రం, కిలోమీటర్ల కొద్దీ ట్రాఫిక్ జామ్ అవుతుంది ట్రాఫిక్ పోలీసులకు తలకు మించిన భారమవుతుందన్నారు. వాహనాల మెయింటినెన్స్ దారిన పోయే వారి పైన బురద, పడి బట్టలు కరాబవడం, ఇదే కాకుండా బస్ స్టాప్ ఎదురుగా ఆర్కే, ట్రాన్స్పోర్ట్, ముందర డ్రైనేజీ పైన కప్పు లేకపోవడం ప్రమాదకరంగా మారింది దానిపైన సిమెంట్ కప్పు మూతలు వేస్తున్నారన్నారు. ఇనుపరాళ్లతో ఉన్న స్టీల్ మూత వేయాలి ఈ రోడ్డుపై వందల టన్నుల బరువైన భారీ, అతి భారీ వాహనాలు, తిరుగుతాయి, కావున అధికారులు ఆలోచించి ఈ సమస్యను పరిష్కరించి ప్రజలకు ఇబ్బంది లేకుండా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పరిష్కరిస్తారని ఆశిస్తున్నామన్నారు.

# కలెక్టరేట్ ఎదుట
# ఉద్యోగ, ఉపాధ్యాయుల ధర్నాను జయప్రదం చేయాలి

– **జేఏసీ రాష్ట్ర నాయకులు జాడి రాజన్న పిలుపు.**



ప్రజాస్ఫూర్తి , జన్నారం : తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీజీఈజేఏసీ) ఆధ్వర్యంలో ఈ నెల 27న( ఈరోజు ) రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్ల ముందు చేపట్టబోయే మహా ధర్నాను ఉద్యోగ, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని జేఏసీ రాష్ట్ర నాయకులు, తెలంగాణ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు జాడి రాజన్న పిలుపునిచ్చారు. జన్నారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం ఈ ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి రెండవ పీఆర్సీని వెంటనే ప్రకటించి అమలు చేయాలని, నిలిచిపోయిన ఆరు డీఏ (కరవు భత్యం) లను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ఉపాధ్యాయులు, ఉద్యోగుల పాలిట శాపంగా మారిన సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని ఓ పి ఎస్ పునరుద్ధరించాలని కోరారు. పెండింగ్ బిల్లుల బకాయిలతో పాటు పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు రావలసిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే అందజేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు ఇబ్బందికరంగా ఉన్న అసంబద్ధ వర్క్ అడ్జస్ట్‌మెంట్ జీవో 25ను తక్షణమే రద్దు చేయాలని, పర్యవేక్షణ అధికారుల నియామకానికై పటిష్టమైన సర్వీసు రూల్స్ రూపకల్పన చేయాలని పేర్కొన్నారు. వీటికి తోడుగా ఉద్యోగ, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు ఉచిత కార్పొరేట్ వైద్యం అందించేలా హెల్త్ కార్డులను సక్రమంగా అమలు చేయాలని, దీర్ఘకాలంగా పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# జిల్లా యువజన సంక్షేమ సంఘం అధ్యక్షులుగా
# కారింగుల సాగర్ గౌడ్ నియామకం



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం మహబూబాబాద్ జిల్లా యువజన అధ్యక్షులుగా కారింగుల సాగర్ గౌడ్ నియమితులయ్యారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం కేంద్ర కార్యాలయంలో వ్యవస్థాపక అధ్యక్షులు గట్టు రామచంద్ర రావు చేతుల మీదుగా కారింగుల సాగర్ గౌడ్ నియామక పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా కారింగుల సాగర్ గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ, గౌడ యువజనుల అభ్యున్నతి, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. గౌడ యువజనులు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి,వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. తనకు జిల్లా యువజన అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపకులు గట్టు రామచంద్ర రావు రాష్ట్ర అధ్యక్షులు గుండాల మల్లేష్ గౌడ్,యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోల్కాపురి శ్రీకాంత్ గౌడ్ కు జిల్లా అధ్యక్షుడు గండి వీరేందర్ గౌడ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గౌడ సంఘ నాయకులు జెర్రీ పోతుల వెంకన్న గౌడ్, గండి శారద గౌడ్,బోలగాని నవీన్ గౌడ్,ముంజాల రాజేందర్ గౌడ్ దితరులు పాల్గొన్నారు.

# పేదల పట్ల దయ, మానవ సేవ భావాలను చాటేదే మిలాద్ ఉన్ నబీ పండుగ

* **బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్**



జగద్గిరిగుట్ట, ప్రజాస్ఫూర్తి : శాంతి, సహనం, పరస్పర గౌరవం, పేదల పట్ల దయ, మానవ సేవ భావాలను చాటేదే మిలాద్ ఉన్ నబీ పండుగ అని బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ అన్నారు. మిలాద్ ఉన్ నబీ పర్వదినం సందర్భంగా బుధవారం జగద్గిరిగుట్ట డివిజన్ మగ్దూం నగర్ లో మిలాద్ ఉన్ నబీ పండుగను పురస్కరించుకొని భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ర్యాలీని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రవక్త మహమ్మద్ (స) బోధించిన శాంతి, సహనం, పరస్పర గౌరవం, పేదల పట్ల దయ, మానవ సేవ వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మిలాద్‌ఉన్‌నబీ పర్వదినం సందర్భంగా జగద్గిరిగుట్ట డివిజన్‌లోని ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖశాంతులు, సౌభాగ్యం నెలకొనాలని ఆకాంక్షించారు. "ప్రేమ, శాంతి, కరుణ – ప్రవక్త మహమ్మద్ (స) చూపిన మానవతా మార్గం" అనే సందేశంతో ర్యాలీ ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్, శ్రీ వెంకటేశ్వరా దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, డివిజన్ మైనారిటీ అధ్యక్షులు ఎండి. ఆజం, సీనియర్ నాయకులు సయ్యద్ సాజిద్, పాషా, ఖయ్యూమ్, మహమ్మద్ మెహెమూడ్, మహమ్మద్ అన్వర్, మహమ్మద్ ఇబ్రహీం, మహమ్మద్ సోహెల్, ఎస్.కె. జావీద్, మహమ్మద్ ఖదీర్, మహమ్మద్ అక్బర్, సయ్యద్ జలీల్, సురేష్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది

* **డీసీసీ అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్**



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి: కేసముద్రం మండలం, ఉప్పరపల్లి గ్రామంలో పలుస మౌనిక రాజు వయస్సు 30 సంవత్సరాలు ఇటీవల వ్యవసాయ భూమిలో కూలి పనికి వెళ్లి కలుపు తీస్తుండగా అక్కడికక్కడే గుండెపోటు రాగా హాస్పిటల్ కి తీసుకువెళ్ళకుండానే మరణించిడం జరిగింది.మౌనిక మృతి ఉప్పరపల్లి గ్రామంలో తీవ్ర విషాదాన్ని నిపింది.మౌనిక దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. మండల అధ్యక్షులు సమ్మిగౌడ్ చిలువేరు డీసీసీ అధ్యక్షులు ఉమా మురళీ నాయక్ తో కలిసి పలుస ఉమ పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చి,వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకుని, మనోధైర్యం కల్పించారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్య గౌడ్ ఆధ్వర్యంలో డీసీసీ అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్ చేతుల మీదుగా బాధిత కుటుంబానికి రూ.,, 4000/ ఒక క్వింటా బియ్యం వితరణ చేసి చేయూత అందించారు.భవిష్యత్ లో మౌనిక పిల్లలకు ఎలాంటి కష్టం వచ్చినా,చదువుకోవడానికి ఎలాంటి ఇబ్బందులు ఉన్న తమకు తెలియజేయాలి అని సూచించారు.కష్టకాలంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడం కాంగ్రెస్ పార్టీ బాధ్యత అని ఆమె తెలిపారు.ఈ పరామర్శాలలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ అంబటి మహేందర్ రెడ్డి,ఆయూబ్ ఖాన్,తరాల వీరేష్ యాదవ్, బధ్యనాయక్, బాలునాయక్, సామల నర్సయ్య, కత ప్రభాకర్,ప్రభావతి, చారి,నాగన్న, కళాధర్,కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు నూకల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ బండారు గోపమ్మ,నూకల స్వర్ణలత,వచ్చాల సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పోస్టర్ ఆవిష్కరణ



ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా: తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టాస్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్ టెన్త్ మరియు ఇంటర్మీడియట్ ప్రవేశాలపై రూపొందించిన ప్రచార పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ బుధవారం విద్యాశాఖాధికారి . రాజు , అడల్ట్ ఎడ్యుకేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ మురళీమోహన్, విద్యాశాఖ కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ రాజు, మెదక్ జిల్లా టాస్ కోఆర్డినేటర్ ఎ.వరప్రసాద్, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అవకాశాన్ని చదువు మధ్యలో మానేసిన 14 సంవత్సరాలు పైబడిన విద్యార్థుల కు మరియు యువతి యువకులకు చక్కని అవకాశం కాబట్టి వినియోగించుకోవాలని అన్నారు.

# బ్యాంక్ అధికారుల నిర్లక్ష్యంతో రుణమాఫీని కోల్పోయిన పేద రైతు

* **ప్రజా భవన్ ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన ఫలితం లేదని రైతు రమణారెడ్డి ఆవేదన..**

చిగురుమామిడి, ప్రజాస్ఫూర్తి: మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ అధికారుల నిర్లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన రుణమాఫీ పథకానికి అర్హుడను కాలేకపోయానని ఓ పేద రైతు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాడు.లంబాడిపల్లె గ్రామానికి చెందిన జంగ రమణారెడ్డి అనే రైతు చిగురుమామిడి మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ లో 2019నుండి లక్షా



50వేల రూపాయల క్రాప్ లోను తీసుకుంటూ రెన్యువల్ చేస్తు వస్తున్నారు.అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పడం,అధికారులు క్రాఫ్ లోన్ డబ్బులను రెన్యువల్ చేసుకుంటేనే రుణమాఫీ వర్తిస్తుందని ఒత్తిడి తేవడంతో అప్పుచేసి క్రాప్ లోను వడ్డీతో కలిపి లక్షా అరవై వేల రూపాయలను 2023 డిసెంబర్ 8న బ్యాంకులో కట్టినట్టు చెప్పారు.అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ మాత్రం డిసెంబర్ 9న చివరి తేదీగా ప్రకటించింది. రైతు డిసెంబర్ 8న డబ్బులు బ్యాంకు ఖాతాలో వేస్తే అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించి 11న క్రాప్ లోను రెన్యువల్ చేశారని దీంతో తీవ్రంగా నష్టపోయానని బాధిత రైతు రోధిస్తూ తెలిపారు.తనకు రుణమాఫీ కాలేదని కరీంనగర్ ప్రజావాణిలో సైతం ఫిర్యాదు చేసిన ఎవరు పట్టించుకోలేదని, రమణారెడ్డి విలపిస్తున్నారు. సన్న చిన్న కారు రైతునైన తనకు తీవ్ర నష్టం వాటిలిందని,సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే స్పందించి తనకు రుణమాఫీ చేసి న్యాయం చేయాలని,అప్పుడు నిర్లక్ష్యంగా వ్యవహరించిన బ్యాంక్ అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని బాధిత రైతు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఎన్నికలకు ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు బాధిత రైతుకు న్యాయం చేసి రుణమాఫీ చేయాలని రైతులు శ్యామకూర మోహన్ రెడ్డి,కాటం హనుమంత్ రెడ్డి, ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## బేతోలులో ఘనంగా హజ్రత్ మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు




మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : మహబూబాబాద్ మున్సిపాలిటీ 6వ వార్డు బేతోలు గ్రామం లో బుధవారం ప్రపంచ శాంతి మానవళికి సమానత్వం,దయ,ధర్మ, సత్యం,నిజాయితీ,శాంతి సందేశాన్ని బోధించిన ప్రవక్త హజరత్ మహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)1448వ జయంతి సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు ప్రత్యేక జరుపుకునే పూర్వదిన ఈద్ఏమిలాద్ఉన్ నబీ. భక్తి ప్రపత్తులతో ఈ పవిత్రమైన పండుగను ఆనందంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా మిఠాయిలు, పాయసం,పండ్లు స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం ముస్లిం మత పెద్ద షేక్ యూసుఫ్ మాట్లాడుతూ ప్రవక్త మహమ్మద్ (సల్లల్లాహు అలైహే వసల్లం) బోధనలు మానవాళికి మార్గదర్శకం ఆయన చూపిన మార్గం శాంతి ప్రేమ సమానత్వం సహనానికి ప్రతీక మన జీవితాల్లో ఆయన బోధనలను ఆచరిస్తే ప్రపంచం స్వర్గంలాగా మారుతుందన్నారు, ఈ కార్యక్రమంలో షేక్ ఫకీర్,షేక్ యాకూబ్,షేక్ బాబా,మహమ్మద్ యూసుఫ్,షేక్ పాష, మహమ్మద్ ఇర్ఫాన్,షేక్ ఫయాజ్,షేక్ జానీమియా, తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాదులో బిటెక్ విద్యార్థి మృతి



ప్రజాస్ఫూర్తి ,జన్నారం: మంచిర్యాల జిల్లా జన్నారం మండలం చింతగూడ గ్రామానికి చెందిన తల్లిదండ్రులు అక్కవత్తుల పోచన్న,, నర్సవ్వ వీరి ఏకైక కుమారుడు అక్కవత్తుల మనోహర్ (24) హైదరాబాద్ లో బీ టెక్ చదువుతున్నాడు.గత కొద్ది రోజులుగా ఫీవర్ రావడంతో ఎర్రగడ్డలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించగా, లంగ్స్ పూర్తిగా దెబ్బ తినడంతో ఈరోజు ఉదయం మరణించాడు. దీంతో గ్రామం అంతా శోకసముద్రంలో మునిగిపోయాయి.

## ఆపదలో ఉన్నవారికి సాయం చేయడమే మానవత్వం

**: డీసీపీ రాజమహేంద్ర నాయక్**



జనగామ, ప్రజాస్ఫూర్తి : మిలాద్ ఉన్ నబి పండుగను పురస్కరించుకుని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో తెలంగాణ మైనారిటీస్ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసి యేషన్, హమ్ సాత్ ఫౌం డేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మెగా రక్త దాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ ముఖ్య అతిథి గా హాజరై మాట్లాడుతూ, ఆపదలో ఉ న్న వారికి సాయం చేయడం ప్రతి మని షి కనీస బాధ్యత అన్నారు. ఇలాంటి శిబిరాలు అత్యవసర సమయాల్లో ప్రా ణాలను కాపాడటానికి ఎంతగానో ఉప యోగపడతాయని పేర్కొంటూ నిర్వాహకులు, రక్తదాతలను అభినందించా రు. ప్రవక్త ముహమ్మద్ బోధించిన శాం తి, దయ, మానవతా దృక్పథాన్ని చాటే లా యువత స్వచ్ఛందంగా రక్తదానం చే యడం అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి మొహిసిన్, ఉపాధ్యక్షుడు తహసీన్, హమ్ సాత్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, రాష్ట్ర కో ఆర్డినేటర్ యాకుబ్ పాషా, మైనారిటీ నాయకులు ఇస్మాయిల్, సాజిద్, అజీ మ్, అజహర్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ బకాయిల విడుదలకు చలో కలెక్టరేట్




మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : మహబూబాబాద్ రిటైర్డ్ ఉద్యోగుల జిల్లా కమిటీ సమావేశం విశ్రాంత ఉద్యోగుల భవనంలో జరిగినది.ఈ సమావేశమునకు ముఖ్య అతిథి జిల్లా రేవా అధ్యక్షులు సంకా బద్రి నారాయణ మాట్లాడుతూ పెన్షన్ బకాయిలు,వేతన సవరణ అమలు,ఆరు డి ఏ లు చెల్లింపు,పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు.2024 మార్చి తర్వాత వివిధ శాఖలలో ఉద్యోగ విరమణ పొందిన వారికి రావలసిన పెన్షన్ బకాయిలను ఏక మొత్తంగా చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.పెండింగ్లో ఉన్న బకాయిలు వెంటనే చెల్లించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని సమావేశం నిర్ణయించినది. దశలవారి ఉద్యమంలో భాగంగా గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించే మహాధర్నాకు రిటైర్డ్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.సర్వీస్ లో ఉన్న ఉద్యోగులకు పెండింగ్ బిల్లులు సకాలంలో చెల్లించకపోవడం,సిపిఎస్ రద్దు,ప్రత్యేక ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్లు,ఉద్యోగుల ఆరోగ్య కార్డులు, మొదలగునవి పరిష్కారం కొరకు అన్ని ఉద్యోగ విశ్రాంత, ఉద్యోగ సంఘాలు సంయుక్త కార్యచరణ సమితిగా ఏర్పడి ఉద్యమానికి సిద్ధమయ్యామని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా దిగిరాకపోతే సెప్టెంబర్ 10వ తేదీన హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని తెలిపారు.అప్పటికి కూడా సమస్యలు పరిష్కారం కాకపోతే అసెంబ్లీనీ ముట్టడిస్తామని పేర్కొన్నారు.ఈ సమావేశంలో రేవా జిల్లా గౌరవ అధ్యక్షులు సోమ గోవర్ధన్,గుదే చంద్రమౌళి,రావుల నిరంజన్ రెడ్డి,కోల దర్గయ్య,పి విజయ్ కుమార్,పి మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు జాతి నిర్మాతలు

* **తపస్ గురువందన కార్యక్రమంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి**




ప్రజాస్ఫూర్తి, నల్లగొండ : నల్గొండ పట్టణంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించే గురువందన కార్యక్రమం జిల్లా అధ్యక్షులు బత్తిని భాస్కర్ గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మాట్లాడుతూ సమాజంలో ప్రభుత్వ ప్రభుత్వం ఉపాధ్యాయ గౌరవాన్ని పెంచేలా చూడాలని దరఖాస్తుల ద్వారా ఉపాధ్యాయుల సన్మానించే విధానానికి స్వస్తి పలకాలని కోరారు. నాణ్యమైన విద్య ద్వారానే వికసిద్భారత్ కు పునాది అవుతుందని తరగతి గదిలలో జాతి నిర్మాణంలో ఉపాధ్యాయుడు కీలక భూమిక పోషిస్తారని వారు అన్నారు. ప్రధాన వక్తగా విచ్చేసిన భాస్కర్ యోగి మాట్లాడుతూ విలువలు బోధించాలి రామాయణ మహాభారతాలలో ఉన్నటువంటి అవునొచ్చని విద్యార్థులకు తెలియజేశారు చిన్నచిన్న కథల రూపంలో అవగాహన కల్పించాలని కోరారు.సమాజంలో నైతిక విలువల పతనం అయితే సమాజం విలువ తగ్గుతుంది.పాఠశాలలోనే సంస్కారాల నిర్మాణం జరగాలని ఆకాంక్షించారు. సమాజంలో ఉన్నత స్థాయి ఉద్యోగ పరీక్షలకు పోటీపడే పేద విద్యార్థులకు బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉచిత కోచింగ్ మరియు మెటీరియల్ అందజేయడం జరుగుతుందన్నారు. ,సమాజంలో అణగారిన వర్గాల పిల్లల చదువు కోసం ఇతోదిక సాయం చేయటానికి సిద్ధంగా ఉన్నానని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి హామీ ఇచ్చారు. తపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెల్కలపల్లి పెంటయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయులు నిబద్ధతతో పనిచేస్తూ గురువు ఔనత్యాన్ని పెంచాలి. జిల్లా స్థాయి ఉపాధ్యాయులుగా ఎన్నికైనటువంటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రేణికుంట్ల రాజశేఖర్,రాష్ట్ర బాధ్యులు పర్వతం సంధ్యారాణి, ఇరుగు శ్రీరాములు, కట్టెబోయిన శ్రీనివాస్, కొమిరెల్లి భాస్కర్ రెడ్డి, కంచనపల్లి విజయ్ కుమార్, వివిధ మండలాల మండల విద్యాధికారులు,గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు వివిధ మండలాల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు జిల్లా బాధ్యులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తాళం వేసిన ఇళ్లే టార్గెట్... 90 కేసుల దొంగ అరెస్ట్!

* **పోలీసుల వలలో అంతర్రాష్ట్ర స్థాయి నేర చరిత్ర కలిగిన నిందితుడు.**
* **44.990 గ్రాముల బంగారం, రాయల్ ఎన్ఫీల్డ్ స్వాధీనం**




జనగామ, ప్రజాస్ఫూర్తి: తాళం వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్న పాత నేరస్థుడిని మంగళవారం పోలీసులు అరెస్ట్ చేశారు. సిద్దిపేట జిల్లా కుకునూరుపల్లి మండలానికి చెందిన దబ్బేట బాలలింగం అలియాస్ బాలు (29)పై గతంలో 90 కేసులు నమోదై ఉన్నట్లు పోలీసులు తెలిపారు. జనగామలో ఓ ఇంట్లో చోరీకి పాల్పడిన అనంతరం మరో కేసులో జైలుకు వెళ్లిన నిందితుడు, విడుదలైన తర్వాత దొంగిలించిన బంగారాన్ని విక్రయించేందుకు వెళ్తుండగా బస్టాండ్ వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నేరాన్ని అంగీకరించడంతో అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నుంచి 44.990 గ్రాముల బంగారు ఆభరణాలు,రాయల్ ఎన్ఫీల్డ్ ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఇన్స్పెక్టర్ పి. సత్యనారాయణ రెడ్డి పర్యవేక్షణలో ఎస్ఐ ఎం.భరత్, సిబ్బంది కేసును ఛేదించారు. విచారణ లో నిందితుడు జనగామలో చేసిన దొం గతనం గురించి అంగీకరించడంతో అ తడిని అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నుంచి రెండు జతల బంగారు కమ్మలు, రెండు వరుసల బంగారు చైన్, మరో బంగారు చైన్ సహా మొత్తం 44.990 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై గతం లో 90 కేసులు నమోదైనట్లు, గజ్వేల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అతని పై పీ.డీ యాక్ట్ కూడా నమోదు చేసి జైలుకు పంపినట్లు తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు, వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఏసీపీ భీమా శర్మ సూచనలతో, ఇన్స్పెక్టర్ పి.సత్యనారాయణ రెడ్డి పర్యవేక్షణలో ఎస్ఐ ఎం.భరత్ తన సిబ్బందితో కలిసి నిందితుడిని అరెస్ట్ చేశారు. నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఇన్స్పెక్టర్ పి.సత్యనారాయణ రెడ్డి,ఎస్ఐ ఎం.భరత్, కానిస్టేబుళ్లు బి.కర్ణాకర్,ఎన్.సాగర్, బి.భాస్కర్,సీసీఎస్2 బృందం, సీ.ఐ రవీందర్, హెచ్.సీ మహేష్, కానిస్టేబుల్ రమేష్ తదితరులను వరం గల్ పోలీస్ కమిషనర్ అభినందించారు. కేసులో తదుపరి చట్టపరమైన చర్యలు కొనసాగుతున్నాయని పోలీసులు తెలిపారు.

## డ్రగ్స్ పై సమిష్టి పోరాటానికి 'సంఘమిత్ర' శ్రీకారం

* **పోలీసు – ప్రజల భాగస్వామ్యంతో సంఘమిత్ర ప్రారంభం.**




జనగామ, ప్రజాస్ఫూర్తి : డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం లక్ష్యంగా పోలీసు, ప్రజల భాగస్వామ్యంతో 'సంఘమిత్ర' కార్యక్రమాన్ని జనగామలో ఘనంగా ప్రారంభించారు. డ్రగ్స్తో పాటు సైబర్ నేరాలు, రోడ్డు భద్రత, మహిళల భద్రత వంటి అంశాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. జిల్లాలోని స్వయం సహాయక సంఘాల 1,000 మంది సభ్యుల ద్వారా 1.25 లక్షల మంది సభ్యులకు డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కల్పించి, వారి ద్వారా ప్రతి కుటుంబానికి సందేశాన్ని చేరవేయనున్నారు. ప్రతి ఎస్హెచ్జీ సభ్యురాలు 'సంఘమిత్ర'గా మారి గ్రామాల్లో డ్రగ్స్ వ్యతిరేక చైతన్యం తీసుకురావాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్, గంజాయి వినియోగం, విక్రయం లేదా సరఫరాకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని,సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచడంతో పాటు విలువైన సమాచారం అందించిన వారికి రివార్డు కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.కార్యక్రమంలో డ్రగ్స్ వల్ల కలిగే దుష్పరిణామాల పై స్కిట్లు, ప్రత్యేక వీడియోల ద్వారా అవగాహన కల్పించారు. డ్రగ్స్ వ్యసనం నుంచి బయటపడిన వ్యక్తి త న అనుభవాలను పంచుకుని యువత డ్రగ్స్కు దూరంగా ఉండాలని సూచిం చారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ డ్రగ్స్ సమస్య కేవ లం పోలీసులది కాదని, సమాజం మొ త్తం కలిసి ఎదుర్కోవాల్సిన సమస్య అ న్నారు. వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ మాట్లాడుతూ ప్రతి ఎస్.హెచ్.జి సభ్యులు డ్రగ్స్ వ్యతిరేక అవగాహన రాయబారిగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు డీఆర్డీఓ నూరుద్దీన్, సైకియాట్రిస్ట్ డాక్టర్ విజయ క్రాంతి, సమాఖ్య సభ్యులు, సుమారు 1,000 మంది SHG సభ్యులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు. "ప్రతి తల్లి చైతన్యవంతమైతే-ప్రతి కుటుంబం సు రక్షితం. ప్రతి కుటుంబం చైతన్య వంతమైతే-డ్రగ్స్ రహిత సమాజం సాధ్యమే" అనే సందేశంతో 'సంఘమిత్ర' కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## జీసీసీల ఏర్పాటుకు హైదరాబాద్ తొలి ఎంపిక: మంత్రి శ్రీధర్బాబు

మాదాపూర్: ప్రపంచస్థాయి కంపెనీలు గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల (జీసీసీ) ఏర్పాటుకు తొలి ఎంపికగా హైదరాబాద్ను ఎంచుకుంటున్నాయని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్బాబు అన్నారు. గతేడాది రాష్ట్రంలోకి 75 జీసీసీలు వచ్చాయన్నారు. వచ్చే ఏడాది నాటికి మరో 100 సెంటర్లను తీసుకురావడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. ఆక్టేవ్ ఇంటెలిజెన్స్ సంస్థ హైటెక్ సిటీలో కొత్తగా ఏర్పాటు చేసిన గ్లోబల్ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ సెంటర్ను బుధవారం మంత్రి శ్రీధర్బాబు ప్రారంభించి మాట్లాడారు. నగరంలో కేవలం ఐటీ మాత్రమే కాకుండా స్పోర్ట్స్ టెక్నాలజీ, మీడియా, హాస్పిటాలిటీ, క్యాపిటల్ మార్కెట్స్, ట్రేడింగ్, ఎనర్జీ వంటి విభిన్న రంగాలకు చెందిన కంపెనీలు ఏర్పాటు అవుతున్నాయన్నారు. ఆక్టేవ్ సీఈవో మటియాస్ స్టెన్బర్గ్ మాట్లాడుతూ.. తమ సంస్థ తదుపరి వృద్ధి దశను కొనసాగించడానికి హైదరాబాద్ అన్నివిధాలా అనువైన ప్రదేశం అన్నారు. ప్రపంచస్థాయి ఇంజినీరింగ్ ప్రతిభ, శక్తివంతమైన టెక్నాలజీ ఎకోసిస్టమ్, బలమైన ఆవిష్కరణల సంస్కృతి.. హైదరాబాద్ సొంతమన్నారు.

## నేటి మహాధర్నాను విజయవంతం చేయండి



ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం టీజీఈ జేఏసీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించనున్న మహాధర్నాను విజయవంతం చేయాలని టీజీఈజేఏసీ జిల్లా చైర్మన్ అమరనేని రామారావు పిలుపునిచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐడీఓసీ ధర్నా చౌక్లో ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న ధర్నాకు ఉద్యోగులు, ఉపాధ్యాయులు అధికసంఖ్యలో హాజరు కావాలని కోరారు. బుధవారం ధర్నాచౌక్ ప్రాంతాన్ని పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఆర్సీని వెంటనే అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న ఆరు డీఏలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం (సీపీఎస్)ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను అమలు చేయాలని కోరారు. ఉద్యోగులకు రావాల్సిన సుమారు రూ.2 వేల కోట్ల పెండింగ్ బిల్లులను ప్రతి నెలా విడుదల చేయాలని, ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఎన్ఈహెచ్ఎస్)ను పటిష్టంగా అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ సంగం వెంకట పుల్లయ్య, నాయకులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ దుకాణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మైనాంపల్లి రోహిత్ రావు



ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా:మెదక్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో శ్రీ బాలాజీ ఫర్టిలైజర్ నూతన దుకాణాన్ని ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నూతనంగా ఏర్పాటు చేసిన ఫర్టిలైజర్ దుకాణంలో బుధవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి, వ్యాపారం విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు అవసరమైన ఎరువులు, వ్యవసాయ సంబంధిత ఉత్పత్తులు అందుబాటులో ఉండటం ఎంతో ముఖ్యమని అన్నారు. నూతనంగా ప్రారంభించిన శ్రీ బాలాజీ ఫర్టిలైజర్ దుకాణం వ్యాపార రంగంలో మంచి అభివృద్ధి సాధించాలని ఆయన ఆకాంక్షించారు.అనంతరం దుకాణ యజమాన్యం ఎమ్మెల్యే మైనాంపల్లి రోహిత్ రావు ను శాలువాతో ఘనంగా సన్మానించింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్పర్సన్ కనుగు రాధిక, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ మున్సిపల్ కౌన్సిలర్ లు,నాయకులు,దుకాణ యజమానులు, సిబ్బంది, స్థానికులు, రైతులు తదితరులు పాల్గొని నూతన దుకాణ యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు.

## 61 ఏళ్ల వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు కల్పించాలి



కూకట్ పల్లి, ప్రజాస్ఫూర్తి : తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మిగిలిపోయిన 61 సంవత్సరాల వీఆర్ఏల 3,797 మంది వారసులకు ఉద్యోగాలు కల్పించాలని తెలంగాణ రాష్ట్ర వీఆర్ఏ వారసుల జేఏసీ రాష్ట్ర కమిటీ కోరింది. ఈ మేరకు జేఏసీ ప్రతినిధులు గౌరవ శాసనసభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీశ్రావును మర్యాదపూర్వకంగా కలిసి సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.గత ప్రభుత్వం 81, 85 జీవోలు జారీ చేసి మూడు సంవత్సరాలు గడిచినా, నేటికీ వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు కల్పించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని జేఏసీ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా హరీశ్రావు స్పందిస్తూ.. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో వీఆర్ఏల వారసుల సమస్యను సభ దృష్టికి తీసుకెళ్లి, వారికి న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు జేఏసీ ప్రతినిధులు తెలిపారు. అవసరమైతే జేఏసీ చేపట్టే ధర్నా కార్యక్రమాలకు హాజరవుతానని, వారసులకు ఉద్యోగాలు వచ్చే వరకు వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు రాజశేఖర్, హరీశ్, సంగమేశ్వర్, భరత్, రవిసాగర్, యాదవ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాత కొత్తగూడెంలో డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి

* సిపిఎం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు



ప్రజాస్ఫూర్తి , కొత్తగూడెం : కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని పాత కొత్తగూడెం 11, 12 డివిజన్ల పరిధిలో డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని సిపిఎం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు డిమాండ్ చేశారు. సిపిఎం పాత కొత్తగూడెం శాఖ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలను అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా లిక్కి బాలరాజు మాట్లాడుతూ ప్రధానంగా పాత కొత్తగూడెం పరిధిలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని డ్రైనేజీలు సక్రమంగా తీయకపోవడం వలన చెత్త మురుగునీరు పేరుకుపోయి దోమలు విపరీతంగా వస్తున్నాయని తెలిపారు. దోమ కాటు వలన ప్రజలకు మలేరియా , డెంగ్యూ జ్వరాలు వచ్చే అవకాశం ఉందని అందుకని ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని డ్రైనేజీలు శుభ్రం చేయించాలని డిమాండ్ చేశారు.మిషన్ భగీరథ నీళ్లు ప్రతిరోజు ఇవ్వాలని ,కోతులు, వీధి కుక్కల బెడద వలన ప్రజలు ఇళ్లలోంచి బయటికి రావడానికి భయపడుతున్నారని అందుకని కోతులు వీధి కుక్కలను పట్టించి ప్రజలను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు మంద నాగకృష్ణ ,నాయకులు ఎస్కే సాహిబి, కల్లాకుల సంపత్ , తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు కోల్పోకుండా చూద్దాం



ఆదిలాబాద్ జిల్లా, ప్రజాస్ఫూర్తి : ఏ ఒక్కరూ ఓటు హక్కు కోల్పోకుండా చూద్దామని ఏమండీ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నరేష్ జాదవ్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గురువారం జరగబోయే గ్రామ సభలపై సమావేశంలో ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్క ఓటరును గుర్తించి, వారు తమ ఓటు హక్కును కోల్పోకుండా చూడాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏ-2లు, మండల అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు, వార్డు అధ్యక్షులు, ప్రతి కాంగ్రెస్ కార్యకర్తపై ఉందని అన్నారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు, వార్డు అధ్యక్షులతో సమావేశం నిర్వహించామని పేర్కొన్నారు.

# రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం

* డీఎస్పీ శివరామిరెడ్డి



ప్రజాస్ఫూర్తి, నల్లగొండ : పండుగ వేళ సమాజ శ్రేయస్సు కోరి ఇలాంటి రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని నల్గొండ డి .ఎస్ .పి . శివరాం రెడ్డి అన్నారు మిలాద్ఉన్నబి పండుగను పురస్కరించుకుని స్థానిక క్లాక్ టవర్ సెంటర్ వద్ద మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సామాజిక సేవా కార్యక్రమానికి పట్టణ ప్రజల నుండి విశేష స్పందన లభించింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా డి.ఎస్.పి. శివరాం రెడ్డి, మిలాద్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ మసీయుద్దీన్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎస్పీ శివరాం రెడ్డి మాట్లాడుతూ . ఒకరు ఇచ్చే రక్తం మరొకరి ప్రాణాన్ని కాపాడుతుందని, యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మిలాద్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ మసీయుద్దీన్ , వన్ టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, సి .పి .యం. నాయకుడు సయ్యద్ హాశం , మిలాద్ కమిటీ సెక్రటరీ సయ్యద్ హబీబుద్దీన్స్, సి .పి .యం . నాయకుడు యం .డి .సలీమ్ , ఎస్సి , ఎస్టీ, బీసీ విద్యార్థి సంఘాల అధ్యక్షుడు కె. శివకుమార్, మున్సిపల్ మాజీ కో అప్షన్ సభ్యుడు జమాల్ ఖాద్రీ,గౌస్ మోహియుద్దీన్ హాశం ,ముహీతుల్లా తదితరులు పాల్గొన్నారు.

# 35 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం అక్రమ తరలింపు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ప్రజాస్ఫూర్తి : పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న ఇద్దరిని భూపాలపల్లి సీసీఎస్ పోలీసులు అరెస్టు చేశారు. బుధవారం భూపాలపల్లి కలెక్టరేట్ సమీపంలోని జాతీయ రహదారిపై తనిఖీలు నిర్వహిస్తుండగా ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. పోలీసుల వివరాల ప్రకారం.. సుమారు 35 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న టీఎస్ 02 యూసీ 2103 నంబరు గల టాటా ఏస్ పికప్ ట్రాలీని పట్టుకున్నారు. బియ్యంతో పాటు వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.అరెస్టయిన వారిలో భూపాలపల్లి సీఆర్ నగర్‌కు చెందిన పావనపు రాజు (26), వ్యాపారి, నీలుగొండ రమేష్ (21), డ్రైవర్ ఉన్నారు. నిందితులను తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం భూపాలపల్లి పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌వోకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలించడం, నిల్వ చేయడం, విక్రయించడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని సీసీఎస్ పోలీసులు హెచ్చరించారు.

# ఘనంగా మిలాద్ ఉన్ నబి వేడుకలు

* ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసిన సీఐ సత్యనారాయణ రెడ్డి.

జనగామ, ప్రజాస్ఫూర్తి : మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని పట్టణంలో మిలాద్ కమిటీ ఆధ్వర్యం లో మిలాద్ ఉన్ నబీ వేడుకలను ఘ నంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువకులు, చిన్నారులు భారీ సంఖ్య లో బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. గిర్నిగడ్డ లేబర్ అడ్డా వద్ద ప్రారంభమైన ర్యాలీ నెహ్రూపార్క్, రైల్వే స్టేషన్, గుండ్లగడ్డ, అంబేద్కర్ నగర్, మైనారిటీ కాలనీ, బస్టాండ్ చౌరస్తా మీదుగా రైల్వే స్టేషన్ సమీపంలోని మస్జిద్ వద్ద ముగిసింది. గుండ్లగడ్డ, మైనారిటీ కాలనీ, గణేష్ స్ట్రీ ట్ కూడళ్లలో స్థానిక యువత ర్యాలీకి ఘన స్వాగతం పలికి షర్బత్, పానీయా లు, అల్పాహారం అందించారు.మిలాద్ కమిటీ నిర్వాహకులు అన్వర్, ఏజాజ్, ఇక్బాల్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నిర్వహించే మిలాద్ ర్యాలీని ఈసారి కూడా ఘనంగా నిర్వహించామని తెలి పారు. కార్యక్రమానికి సహకరించిన ప్ర తి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. మిలాద్ ఉన్ నబి పండుగను పురస్క రించుకుని పట్టణంలో



మానవతా దృ క్పథంతో కూడిన కార్యక్రమం నిర్వహిం చారు. మైనారిటీ నాయకులు జానీ, అజహారుద్దీన్, యాకుబ్ పాషాల ఆధ్వ ర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రో గులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సత్య నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజ రయ్యారు. ఆసుపత్రిలో చికిత్స పొందు తున్న రోగులను పరామర్శించి, వారి ఆ రోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నా రు. అనంతరం వారికి పండ్లు అందజే శారు. ఈ సందర్భంగా సీ.ఐ మాట్లాడు తూ ప్రవక్త ముహమ్మద్ బోధించిన శాం తి, దయ,సోదరభావాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని అన్నారు. ఆపదలో ఉన్నవారికి సాయం చేయడం ప్రతి మ నిషి బాధ్యత అని పేర్కొన్నారు. కార్యక్ర మంలో మొయిజ్,అబిద్,ఇర్ఫాన్,అబ్దు ల్, హమీద్,మొయిన్, బాబా,యాకుబ్, ఆరిఫ్, అజ్మత్, ఇమ్రాన్, మజర్ తదిత ర ప్రముఖులు, నాయకులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# అట్టహాసంగా 5వ జిల్లా స్థాయి యోగసన పోటీలు



ప్రజాస్ఫూర్తి, భైంసా : నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని సంస్కర్ పాఠశాలలో జిల్లా స్థాయి యోగసన అట్టహాసంగా జరిగాయి.ఈ యోగసన పోటీలలో 134 విధ్యార్థులు పాల్గోన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి యోగ అసోషియన్ ఉప్పు రావిందర్, మాట్లాడుతు జిల్లా స్థాయి లో యోగ పోటీలు నిర్వహిచడం చాలా గొప్ప విషయం అని పేర్కొన్నారు. సీనియర్ విభాగంలో 32 వెంకటొళ్ళ స్రవంతి జిల్లా స్థాయి లో మొదటి విభాగం లో అద్భుతమైన యోగ ఆసనాలు చేసి తన ప్రతిభను ప్రదర్శించేందుకు ఆమెకు నిర్మల్ జిల్లా యోగ అసోషియన్ నాయకులు గోల్డ్ మెడల్ ప్రశంస పత్రం అందజేశారు.యోగ అశో షియన్ నాయకులూ మాట్లాడుతు ప్రతీ మనిషీ జీవితం లో రోజువారీ జీవితంలో యోగ ఆసనాలు చాలా ముఖ్యమైన అంశం అని ఆరోగ్యమే మహా భాగ్యం అని యోగ ఆసనాలపైన అవగాహన పెంచుకోవాలి సంస్కార్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రకాష్ పటేల్ పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో భైంసా మున్సిపల్ చైర్మన్ తుమొల్ల దత్తూ, విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు. శారీరక మానసిక , ఆధ్యాత్మిక సమతుల్యతను సాధించడానికి యోగా అత్యంత ముఖ్యమైనది. యోగా ప్రాముఖ్యత మరియు ప్రయోజనాలు శారీరక దారుఢ్యం. శరీరాన్ని వంచే గుణాన్ని (వశ్యతను), బలాన్ని మరియు సమతుల్యతను పెంచుతుంది.మానసిక ప్రశాంతత: ఒత్తిడిని, ఆందోళనను తగ్గించి మనసుకు ప్రశాంతతను ఇస్తుంది.శ్వాసకోశ సామర్థ్యం ప్రాణాయామం ద్వారా శ్వాస మీద నిగ్రహం పెరుగుతుంది మరియు ఊపిరితిత్తుల పనితీరు మెరుగుపడుతుంది. దీర్ఘకాలిక వ్యాధుల నియంత్రణ రక్తపోటును, మధుమేహంలో రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతుంది. మెరుగైన నిద్ర రోజూ యోగా చేయడం వల్ల గాఢమైన నిద్ర పడుతుంది . రోజంతా శక్తి ఉత్సాహం లభిస్తాయి. జిల్లా స్థాయి యోగ ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

# భక్తి శ్రద్ధలతో ఈద్ మిలాద్ ఉన్ నబీ ర్యాలీ



ప్రజాస్ఫూర్తి,నల్లగొండ : ఈద్ మిలాద్ ఉన్ నబీ సందర్భంగా నల్లగొండ జిల్లా కేంద్రంలో మిలాద్ జూలూస్ కమిటీ అధ్యక్షులు సల్మాన్ ఖాద్రి ఆధ్వర్యంలో మిలాద్ జూలూస్‌ను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న నల్లగొండ డిప్యూటీ మేయర్ అష్రఫ్ అలీ (అమేర్) జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.దర్గా మెట్ల వద్ద ప్రారంభమైన ర్యాలీ గడియారం సెంటర్, ఆర్పీ రోడ్డు, వన్‌టౌన్ పోలీస్ స్టేషన్, ఓల్డ్ సిటీ చౌరస్తా, గంజ్ బజార్ మీదుగా భక్తిశ్రద్ధలతో సాగి తిరిగి దర్గా మెట్ల వద్ద ముగిసింది.ఈ సందర్భంగా హైదరాబాద్ నుంచి వచ్చిన ప్రముఖ నాత్ గాయకులు వీధుల గుండా పాదయాత్ర చేస్తూ ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రేమను చాటుతూ నాత్ పాటలు ఆలపించారు. వారి గానంతో పురవీధులు మార్మోగగా, భక్తులు స్వీట్లు పంచుకుంటూ ఆనందోత్సాహాలతో మిలాద్ వేడుకలను జరుపుకున్నారు. అనంతరం దర్గా మెట్ల వద్ద దాదాపు 300 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ర్యాలీ సందర్భంగా పట్టణంలోని ప్రధాన వీధులు మిలాద్ సందడితో కళకళలాడాయి. ప్రవక్త గారి సందేశమైన ప్రేమ, శాంతి, సోదరభావం ప్రజల్లో ప్రతిధ్వనించేలా కార్యక్రమం సాగింది.ఈ కార్యక్రమంలో మిలాద్ జూలూస్ కమిటీ ప్రెసిడెంట్ సల్మాన్ ఖాద్రి, వైస్ ప్రెసిడెంట్ ఆబేద్, అడ్వైజర్ ఎండి కలీమ్ ఖాన్ (జర్నలిస్ట్), మిలాద్ కమిటీ ప్రెసిడెంట్ మసి ఉద్దీన్ (అడ్వకేట్), సెకరెటరీ అబిద్,సిపిఎం పార్టీ సీనియర్ లీడర్ హాశం, సలీం, పీస్ కమిటీ సభ్యులు ఎంఐఎం సీనియర్ నాయకులు ఖాజా గౌస్ మొహియుద్దీన్, విద్యార్థి సంఘం నాయకులు కట్టెల శివ, బిఆర్ఎస్ నాయకులు జమాల్ ఖాద్రి, సిపిఎం నాయకులు దండంపల్లి సత్తయ్య, కమిటీ సభ్యులు సుపియన్ ఖాద్రి, తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ వ్యాధి పట్ల అప్రమత్తంగా వుండాలి




ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: క్యాన్సర్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్యంగా ఉండేవారికి కూడా క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని ఎటువంటి చెడు అలవాట్లు లేనివారికి కూడా వంశపారంపర్యంగా కూడా క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని యశోద హాస్పిటల్స్ సికింద్రాబాద్ అంకాలజిస్ట్ డాక్టర్ మల్లుపట్టు సుమంత్ కుమార్ అన్నారు. సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ నందు క్యాన్సర్ వ్యాధికి మెమొగ్రామ్ వంటి వైద్య పరిక్షలు అందుబాటులో వున్నాయని చెప్పారు. బుధవారం సూర్యాపేట ఎమ్మెన్నార్ బ్యాంకెట్ హాల్ లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిత్యం హోటల్స్ లో తినడం వలన కూడ క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని అన్నారు. పెద్ద పెద్ద రెస్టారెంట్ లలో కూడ నిల్వ వుంచిన ఆహారపదార్ధలు వండుతున్నారని, వాటి వలన కూడ వ్యాధులు వస్తాయని చెప్పారు. మనం కూరగాయలు కొని వాటిని వేడినీటిలో కడిగి వండుకోవాలని సాధ్యమైనంత వరకు ఇంటి వద్దనే తినడం ఆరోగ్యానికి మంచిదని అన్నారు. ఆకస్మాత్తుగా బరువు తగ్గిపోవటము లేదా ఎక్కువగా నీరసంగా అనిపించడం, అలసట, ఎక్కువ నడవలేకపోవడం, శారీరక శ్రమ చేయలేకపోవటం కూడా క్యాన్సర్ లక్షణాలని ఆయన చెప్పారు. మహిళలు 45 సంవత్సరాలు దాటిన వారికి రొమ్ము క్యాన్సర్ లేదా సర్వైకల్ క్యాన్సర్ గాని వచ్చే అవకాశాలు ఉన్నాయని వారు చిన్నపాటి వైద్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. పురుషుల్లో కూడా ఎక్కడైనా కణతులు ఏర్పడి అవి పెరుగుతున్నట్లయితే ప్రారంభ దశలోనే వైద్య పరీక్షలు చేయించుకోవడం మంచిదని ఆయన అన్నారు. ప్రారంభ దశలో అయితే చిన్న సర్జరీతో నయమవుతుందని అన్నారు. యశోద హాస్పిటల్స్ సికింద్రాబాద్ లో క్యాన్సర్ కు మెరుగైన చికిత్స లభిస్తుందని ఆయన చెప్పారు. ఏదైనా వ్యాధి నయం కాకుండా దీర్ఘకాలం పాటు వున్నట్లయితే తప్పనిసరిగా వైద్యులను సంప్రదించాలని అన్నారు.

# అడవి జంతువుల కోసం అమర్చిన బాంబు పేలి మహిళకు తీవ్ర గాయాలు

* బాధితురాలిని పరామర్శించిన ఎమ్మెల్యే జీఎస్సార్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ప్రజాస్ఫూర్తి : రేగొండ మండలం గూడేపల్లి గ్రామంలో అడవి జంతువుల కోసం గుర్తుతెలియని వ్యక్తులు అమర్చిన పేలుడు పదార్థం పేలి గాయపడిన గుండె స్వర్ణలతను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు బుధవారం పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ప్రమాదం జరిగిన తీరును కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించేలా పేలుడు పదార్థాలను అమర్చడం అత్యంత ప్రమాదకరమని ఎమ్మెల్యే అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని పోలీసు శాఖ అధికారులను ఆదేశించారు. ఘటనకు బాధ్యులైన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం, తనవంతు నుంచి అన్ని



విధాలా అండగా ఉంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కుంభంను కలిసిన శ్రీ మత్స్యగిరి గుట్ట దేవస్థానం పాలకవర్గం



వలిగొండ, ప్రజాస్ఫూర్తి: లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నూతన చైర్మన్ తుమ్మల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నూతన పాలకవర్గంబుధవారంభువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారిని తన నివాసంలో కలిసి వేద పండితుల తో ఆశీర్వచనం చేసి పూల మాలలతో సత్కరించినారు ఈ సందర్భంగా ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డిని కోరారు ఈకార్యక్రమంలో ఆలయ ఈవో వెంకటయ్య ఆలయధర్మకర్తలు కూర వెంకన్న ముత్యాలు వెంకటేశం కుమార్ ఇంకాఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అదిలాబాద్‌లో వైభవంగా ఓనం వేడుకలు



ఆదిలాబాద్ జిల్లా, ప్రజాస్ఫూర్తి : కేరళ తరహాలోనే బెల్లూరి అయ్యప్ప ఆలయం వద్ద ఓనం మహోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ రాజర్షిషా పేర్కొన్నారు. బుధవారం ఆదిలాబాదు గ్రామీణ మండలం బెల్లూరి అయ్యప్ప ఆలయంలో నిర్వహించిన ఓనం వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కేరళలో ఏ విధంగా ఓనం పండుగ జరుగుతుందో, అదే రీతిలో అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని అయ్యప్ప ఆలయం వద్ద భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని హోమం, అభిషేకం, దీక్షా కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారని తెలిపారు. గత 25 సంవత్సరాల నుంచి ఈ టెంపుల్ చరిత్ర కొనసాగుతోందని, దేశవ్యాప్తంగా ఓనం పండుగను జరుపుకున్నట్లే మన జిల్లాలో సైతం జరుపుకోవడం ఎంతో సంతోషకరమని అన్నారు. గత సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది తాను ఓనం పండుగలో పాల్గొనడం జరిగిందని తెలిపారు. భగవంతుని దర్శనం చేసుకుని, ఆశీస్సులు తీసుకుని జిల్లా అన్ని రంగాల్లో మరింత ముందుకు వెళ్లేందుకు, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, చదువులోనూ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని, భగవంతుడు అందరికీ శక్తినివ్వాలని కోరారు. అదేవిధంగా ఆలయానికి సంబంధించి గత సంవత్సరంలో ఉన్న పెండింగ్ పేమెంట్స్, బిల్స్ అన్నీ క్లియర్ చేసుకుని, మరిన్ని వసతులు సమకూర్చుకుంటూ ఈసారి ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఓనం పండుగను మరింత ఘనంగా జరుపుకోవడం అభినందనీయమన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయితీ అధికారి రమేష్, గురుస్వాములు గొర్ల కృష్ణ, చంద్ర గణేష్, తిప్పరి సత్యం, గాలి లక్ష్మి, భక్తులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ జలాలు విడుదల చేయాలి

: బీఆర్ఎస్ శ్రేణుల డిమాండ్



గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి: నాగార్జునసాగర్ జలాలను సాగు, తాగునీటి అవసరాలకు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నేరేడుచర్లలో బుధవారం నిర్వహించిన రైతు మహాధర్నాకు గరిడేపల్లి మండల బీఆర్ఎస్ శ్రేణులు భారీ బైక్ ర్యాలీతో తరలివెళ్లారు. సాగునీరు అందక రైతులు పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొందని, ప్రభుత్వం వెంటనే స్పందించి సాగర్ జలాలను విడుదల చేసి రైతులను ఆదుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు.కార్యక్రమంలో హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు గుగులోతు కృష్ణ నాయక్, మాశెట్టి శ్రీహరి, మాజీ మండల ప్రధాన కార్యదర్శి మన్సూర్ అలీ, మాజీ వైస్ ఎంపీపీ వెంకటరమణారెడ్డి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ వీరం రెడ్డి శంబిరెడ్డి, కర్నాటి నాగిరెడ్డి, కిత రామారావు, పెండెం వీరయ్యగౌడ్, గాలి రామకృష్ణ, ధనయ్యగౌడ్, ఆనంద్ పోలేపల్లి, సర్పంచులు బచ్చలకూరి శ్రీను బొలిశెట్టి సుధీర్ బోల్లెపల్లి రామనాథం మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహమ్మద్ ప్రవక్త బోధనలు సమాజ హితానికి దిక్సూచి

* **సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్. కె. సాబీర్ పాషా**



ప్రజాస్ఫూర్తి , కొత్తగూడెం : మహమ్మద్ ప్రవక్త చూపిన శాంతి, కరుణ, సేవా మార్గాలు యావత్ మానవాళికి ఆచరణీయమని, ఆయన బోధనలు సమాజ హితానికి దిక్సూచిగా నిలుస్తాయని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. దైవ ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జన్మదిన వేడుకల సందర్భంగా అంజుమన్ కమిటీ అధ్యక్షులు అమీర్ ఖాదిరి ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో బుధవారం రోగులకు, పారిశుద్ధ్య కార్మికులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సాబీర్ పాషా మాట్లాడుతూ కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవడంలోనే నిజమైన సంతృప్తి, ఆధ్యాత్మికత దాగి ఉన్నాయని , సమాజంలో మత సామరస్యాన్ని, ఐక్యతను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని స్పష్టం చేశారు. పేదరికం, ఆకలి లేని సమసమాజ నిర్మాణం కోసం ప్రతిఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. అంజుమన్ కమిటీ రోగుల సంక్షేమం కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ మేయర్ మూడ్ గణేష్, మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాధా మోహన్, మైనార్టీ సంఘాల పెద్దలు, నాయకులు ఖాజా బాబా, ఎండి యూసుఫ్, గౌస్ మొయినుద్దీన్, షమీమ్మద్దీన్, కార్పొరేటర్ దావూద్, విజయ్, చారి, గడ్డం సతీష్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు .

# జానపద కళలకు ప్రభుత్వం అండ

* **ప్రపంచ జానపద దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ప్రజాస్ఫూర్తి : జానపద కళలు పల్లెల్లోని సమస్యలను ప్రజలకు తెలియజేయడంతోపాటు ఆనందం, చైతన్యం కలిగిస్తున్నాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. రేగొండ మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో బుధవారం నిర్వహించిన ప్రపంచ జానపద దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జానపద కళలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని పేర్కొన్నారు. జానపద, సాంస్కృతిక కళాకారుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. నిరుపేద జానపద కళాకారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు కళాకారులకు ప్రాధాన్యంగా అందేలా తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కళాకారుల పట్ల ఎంతో గౌరవం, అభిమానం ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కళాకారులకు అవసరమైన రాయితీలు, సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం తరఫున కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో జానపద కళాకారులు, ప్రజాప్రతినిధులు, జిల్లా కాంగ్రెస్ నాయకులు, మండల, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.


# మహమ్మద్ ప్రవక్త బోధనలు సమాజ హితానికి దిక్సూచి

* **సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్. కె. సాబీర్ పాషా**

ప్రజాస్ఫూర్తి , కొత్తగూడెం : మహమ్మద్ ప్రవక్త చూపిన శాంతి, కరుణ, సేవా మార్గాలు యావత్ మానవాళికి ఆచరణీయమని, ఆయన బోధనలు సమాజ హితానికి దిక్సూచిగా నిలుస్తాయని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. దైవ ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జన్మదిన వేడుకల సందర్భంగా అంజుమన్ కమిటీ అధ్యక్షులు అమీర్ ఖాదిరి ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో బుధవారం రోగులకు, పారిశుద్ధ్య కార్మికులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సాబీర్ పాషా మాట్లాడుతూ కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవడంలోనే నిజమైన సంతృప్తి, ఆధ్యాత్మికత దాగి ఉన్నాయని , సమాజంలో మత సామరస్యాన్ని, ఐక్యతను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని స్పష్టం చేశారు. పేదరికం, ఆకలి లేని సమసమాజ నిర్మాణం కోసం ప్రతిఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. అంజుమన్ కమిటీ రోగుల సంక్షేమం కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ మేయర్ మూడ్ గణేష్, మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాధా మోహన్, మైనార్టీ సంఘాల పెద్దలు, నాయకులు ఖాజా బాబా, ఎండి యూసుఫ్, గౌస్ మొయినుద్దీన్, షమీమ్మద్దీన్, కార్పొరేటర్ దావూద్, విజయ్, చారి, గడ్డం సతీష్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు .


# ప్రజల ఆస్తులను రాత్రికి రాత్రే నిషేధిత జాబితాలో పెట్టారు: హరీశ్‌రావు

హైదరాబాద్: ప్రజల ఆస్తులను రాత్రికి రాత్రే నిషేధిత జాబితాలో పెట్టారని, ప్రభుత్వమే ప్రజల ఆస్తుల పాలిట కబ్జాదారుగా మారిందని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. హైదరాబాద్ కూకట్‌పల్లిలో 22ఏ నిషేధిత భూముల బాధితులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ మంత్రి హరీశ్‌రావు మాట్లాడారు. ''గతంలో కేసీఆర్.. ప్రజలు కేంద్రంగా పాలన సాగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం భూములు కేంద్రంగా పాలన సాగిస్తోంది. కేసీఆర్ సీఎం కాగానే.. ముందుగా ప్రజల సమస్యలపై దృష్టి సారించారు. తాగునీరు, విద్యుత్, హైదరాబాద్‌లో ట్రాఫిక్ వంటి సమస్యలపై దృష్టిపెట్టి పరిష్కరించారు. ప్రాజెక్టుల నిర్మాణంతో వరి దిగుబడిలో పంజాబ్‌ను అధిగమించి తెలంగాణ నంబర్‌వన్‌గా నిలిచింది. కేసీఆర్ ప్రతి ఆలోచన పేదల సంక్షేమం కోణంలోనే చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఎక్కడ భూములున్నా.. వెంటనే అమ్మేస్తోంది. రెండున్నరేళ్లలో రూ.30వేల కోట్ల విలువైన భూములు అమ్మారు. భవిష్యత్‌లో ప్రభుత్వ అవసరాలకు కూడా లేకుండా భూములు అమ్ముతున్నారు. ఇప్పుడు ప్రజల భూములను కూడా 22ఏలో చేర్చి ఇబ్బందిపెడుతున్నారు. ప్రజల నుంచి భూములు సేకరించి తన అనుచరులకు కట్టబెడుతున్నారు''అని ఆరోపించారు.

# ఘనంగా నిర్మల్ జిల్లాలో మిలాద్ ఉల్- నబీ వేడుకలు

ప్రజాస్ఫూర్తి, భైంసా: నిర్మల్ జిల్లాలోని భైంసా, నిర్మల్, ముధోల్, ఖానాపూర్, తానూర్ పట్టణాలతో పాటు వివిధ ప్రాంతాల్లో మిలాద్‌ఉన్ నబీ వేడుకలు ప్రశాంత వాతావరణంలో ఘనంగా ముగిశాయి. పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జిల్లా పోలీసు యంత్రాంగం పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. నిర్మల్ జిల్లాలోని భైంసా, నిర్మల్, ముధోల్, ఖానాపూర్, తానూర్ పట్టణాలతో పాటు వివిధ ప్రాంతాల్లో మిలాద్ ఉన్‌నబీ వేడుకలు ప్రశాంత వాతావరణంలో ఘనంగా ముగిశాయి. పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జిల్లా పోలీసు యంత్రాంగం ముందస్తు ప్రణాళికతో పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేపట్టింది.ప్రత్యేక నిఘా ప్రజల రాకపోకలు, ప్రార్థనా మందిరాలు, ప్రధాన కూడళ్లు, సున్నిత ప్రాంతాలు, ఊరేగింపు మార్గాలపై పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. పోలీసు అధికారులు, సిబ్బంది నిరంతరం పర్యవేక్షిస్తూ శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా చర్యలు చేపట్టారు.ట్రాఫిక్ నియంత్రణ,ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా అవసరమైన ప్రాంతాల్లో నియంత్రణ చర్యలు చేపట్టారు. సీసీ కెమెరాలు, మొబైల్ పెట్రోలింగ్, రూట్ మొబైల్ బృందాల ద్వారా పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు.ఎస్పీ అభినందన,వేడుకలను ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రజలు, మత పెద్దలు, ప్రజా ప్రతినిధులు, యువజన సంఘాలు, నిర్వాహకులను ఎస్పీ డా. జి. జానకి షర్మిల అభినందించారు.

**సోదరభావానికి పిలుపు**

జిల్లాలో అన్ని పండుగలను శాంతియుతంగా, సోదరభావంతో నిర్వహిస్తూ ప్రశాంత వాతావరణానికి సహకరించాలని ఆమె కోరారు.

# ఖమ్మం ఆధార్ సేవా కేంద్రాన్ని ప్రారంభించిన రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



ప్రజాస్ఫూర్తి, ఖమ్మంజిల్లా: ఖమ్మం జిల్లా ప్రజలకు మరింత సులభతరమైన, సమర్థవంతమైన ఆధార్ సేవలను అందించేందుకు స్థానిక మమత హాస్పిటల్ రోడ్, కవిరాజ్ నగర్ లో ఏర్పాటు చేసిన ఖమ్మం ఆధార్ సేవా కేంద్రం (ASK) ను రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కొత్తగా ప్రారంభించిన ఖమ్మం ఆధార్ సేవా కేంద్రంలో ప్రజలకు సౌకర్యవంతమైన ఆధార్ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. అన్ని వయస్సుల వారికి కొత్త ఆధార్ నమోదు, డెమోగ్రాఫిక్ అప్‌డేట్లు, బయోమెట్రిక్ అప్‌డేట్లు తదితర సేవలను UIDAI మార్గదర్శకాల ప్రకారం అందించనున్నారు.కొత్తఆధార్ నమోదు పూర్తిగా ఉచితమని తెలిపారు. ప్రజలకు మరింత సౌకర్యం కల్పించే ఉద్దేశంతో ఈ కేంద్రంలో ఆదివారాల్లో కూడా ఆధార్ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. దీనివల్ల ఉద్యోగులు, విద్యార్థులు, వృద్ధులు, ఇతర ప్రజలు తమకు అనుకూలమైన సమయంలో ఆధార్ సేవలను పొందేందుకు అవకాశం కలుగుతుందన్నారు. ఖమ్మం ఆధార్ సేవా కేంద్రం ప్రారంభం జిల్లాలో ఆధార్ సేవల బలోపేతానికి, పౌర కేంద్రిత డిజిటల్ సేవల విస్తరణకు మరో ముఖ్యమైన ముందడుగని మంత్రి అన్నారు. ప్రజలకు అవసరమైన గుర్తింపు సేవలను మరింత అందుబాటులోకి, సమర్థవంతంగా, సౌకర్యవంతంగా అందిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమానికి సుడా చైర్మన్ పువ్వాల్ల దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, UIDAI హైదరాబాద్ డైరెక్టర్ కె.ఎం. భారతి, అసిస్టెంట్ మేనేజర్ పి. రత్నాకర్, బీఎల్ఎస్ ఆధార్ సేవా కేంద్రం ప్రతినిధులు రీజినల్ మేనేజర్ కె. శ్రీనివాస్ కుమార్, క్లస్టర్ మేనేజర్ దుగ్గి హరినాథ్, ఆపరేషన్స్ మేనేజర్ పి. సురేష్ కుమార్, ఇడిఎం దుర్గాప్రసాద్, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ ప్రమాణాలతో స్వామి నారాయణ్ గురుకుల పాఠశాల

* **రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

ప్రజాస్ఫూర్తి, ఖమ్మంజిల్లా: గిరిజన ప్రాంతంలో విద్యా ప్రమాణాలను మరింత పెంచడంతో పాటు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలతో పాటు చుట్టుపక్కల జిల్లాల విద్యార్థులకు సైతం నాణ్యమైన, విలువలతో కూడిన విద్యను అందించే దిశగా రఘునాథపాలెం మండలం జింకలతండాలో అంతర్జాతీయ ప్రమాణాలతో స్వామినారాయణ గురుకుల పాఠశాల నిర్మాణానికి రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తో కలిసి బుధవారం భూమిపూజ, శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, 13.10 ఎకరాల్లో స్వామి నారాయణ గురుకుల్ ఆధ్వర్యంలో ఏర్పాటు కానున్న ఈ పాఠశాలలో 1వ తరగతి నుంచి 12వ తరగతి వరకు విద్యాబోధన అందించనున్నారన్నారు. సుమారు లక్ష చదరపు అడుగుల విస్తీర్ణంలో పాఠశాల భవనాలు, విద్యార్థులకు అవసరమైన ఆధునిక సౌకర్యాలతో క్యాంపస్ రూపుదిద్దుకోనుందని తెలిపారు. విద్యతో పాటు మానవతా విలువలు, సంస్కృతి, సంప్రదాయాలు, కుటుంబ వ్యవస్థ, నైతిక విలువలకు ప్రాధాన్యం ఇచ్చే విధంగా విద్యాబోధన సాగనుందని మంత్రి తెలిపారు. ఆధునిక విద్యతో పాటు భారతీయ విలువలను విద్యార్థుల్లో పెంపొందించేలా గురుకుల్ విద్యా విధానం ఉండనుందన్నారు. తెలంగాణలో స్వామినారాయణ గురుకుల్‌కు ఇది 5వ విద్యాసంస్థ అని మంత్రి అన్నారు. పాఠశాలలో అందుబాటులో ఉండే సీట్లలో 10 శాతం సీట్లను ఎలాంటి ఫీజు లేకుండా నిరుపేద విద్యార్థులకు కేటాయించే అధికారాన్ని జిల్లా కలెక్టర్‌కు అప్పగించారన్నారు. దీంతో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన పిల్లలు కూడా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను పొందే అవకాశం లభించనుందని తెలిపారు. గిరిజన ప్రాంతాలతో పాటు ఖమ్మం జిల్లా, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు నాణ్యమైన విద్యను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ఈ విద్యాసంస్థ ఏర్పాటు జరుగుతోందని మంత్రి తెలిపారు. ఆధునిక విద్యతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, మానవతా విలువలను విద్యార్థుల్లో పెంపొందించాల్సిన అవసరం ఉందని, స్వామినారాయణ గురుకుల్ విద్యా విధానం ఈ లక్ష్యానికి అనుగుణంగా ఉంటుందని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాల్ల దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, స్వామీ నారాయణ్ గురుకుల్ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించాలి...

* **జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్**



ప్రజాస్ఫూర్తి, ఖమ్మం జిల్లా : ప్రశాంతమైన వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకునేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ అన్నారు. ప్రజలకు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేందుకు ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని సూచించారు. ఖమ్మం రూరల్ మండలం తీర్థాల వద్ద ఆకేరు నది పరిసరాల్లో వినాయక విగ్రహాల నిమజ్జనానికి అనువైన ప్రదేశం, నీటి మట్టం, రహదారి మార్గాలు, వాహనాల రాకపోకలకు సంబంధించిన ఏర్పాట్లను బుధవారం కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, పోలీసు అధికారులు, స్తంభాద్రి ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ఖమ్మం నగరంలోని కాల్వొడ్డు మున్నేరు, ప్రకాష్‌నగర్ వద్ద నీటి మట్టాన్ని, గణేష్ నిమజ్జనానికి ఉన్న అవకాశాలను పరిశీలించారు. భక్తుల మనోభావాలకు అనుగుణంగా అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, నిమజ్జనం ప్రదేశాలను సమగ్రంగా పర్యవేక్షించి ప్రజలకు అనువుగా తుది నిర్ణయాలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూవినాయక చవితి నుంచి నిమజ్జనం వరకు ఉత్సవాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా జరిగేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. నిమజ్జనం పాయింట్ల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించాలిగణేష్ నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, తగినంత లైటింగ్, బ్యారికేడ్లు, తాగునీటి సరఫరా, మొబైల్ టాయిలెట్లు తదితర సౌకర్యాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. నిమజ్జనం సమయంలో ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని అన్నారు.నిమజ్జనం పాయింట్ల వద్ద గజ ఈతగాళ్లను, ఎస్డిఆర్ఎఫ్ బృందాలను ముందుగానే అందుబాటులో ఉంచాలని, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు అవసరమైన రక్షణ పరికరాలు, సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని సూచించారు. నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో నీటి లోతు, ప్రవాహ పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్ రద్దీ ఏర్పడకుండా వాహనాల రాకపోకలనుక్రమబద్ధీకరించాలని, ప్రధాన మార్గాల్లో పోలీసు సిబ్బందిని అందుబాటులో ఉంచాలని అన్నారు. భక్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.ప్రజలు, ఉత్సవ కమిటీలు సహకరించి, ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనం నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ స్వీయ నియంత్రణ, సంయమనం పాటించాలని కలెక్టర్ కోరారు. ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసు, రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్, విద్యుత్ తదితర శాఖల అధికారులతో పూర్తి స్థాయిలో సమన్వయంతో సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట అడిషనల్ ఎస్పీ అడ్మిన్ రామాంజనేయులు, ఇరిగేషన్ సీఈ వసంతి, ఎస్ఈ ఎం. వెంకటేశ్వర్లు, ఏసిపి లు రమణమూర్తి, తిరుపతిరెడ్డి, ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ ఏ. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ జయచందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గుండెగాం గ్రామానికి తక్షణమే శాశ్వత పునరావాసం కల్పించాలి

: **నామత్కర్ నవీన్**





ప్రజా స్ఫూర్తి, భైంసా : నిర్మల్ జిల్లా భైంసా మండలం గుండెగాం గ్రామ ప్రజల పునరావాస సమస్యను రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా అత్యంత తీవ్రంగా పరిగణించి, తక్షణమే శాశ్వత పరిష్కారం చూపాలని గుండెగాం గ్రామ యువకుడు నామత్కర్ నవీన్ డిమాండ్ చేశారు.రంగారావు పల్సికర్ ప్రాజెక్టు కారణంగా గుండెగాం గ్రామంలోని సుమారు 470 కుటుంబాలు తమ విలువైన వ్యవసాయ భూములు, ఇళ్లు, ఇంటి స్థలాలను కోల్పోయి తీవ్రంగా నష్టపోయాయని ఆయన తెలిపారు. ప్రాజెక్టు ప్రభావంతో జీవనాధారం కోల్పోయిన బాధిత కుటుంబాలకు పూర్తి స్థాయిలో న్యాయం జరగకపోవడం అత్యంత బాధాకరమన్నారు. దాదాపు రెండు దశాబ్దాలుగా ప్రభుత్వం నుంచి ఆశించిన స్థాయిలో సహాయ సహకారాలు అందక బాధిత కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాలు కురిసిన ప్రతిసారి గ్రామ ప్రజలు భయాందోళనల మధ్య జీవించాల్సి వస్తోందని, ఇళ్లలోకి వరద నీరు చేరడం, ఆస్తి నష్టం, వ్యవసాయ నష్టం, రాకపోకలకు అంతరాయం, తాగునీరు మరియు ఇతర మౌలిక వసతుల సమస్యలు ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నాయని అన్నారు.పునరావాసం కోసం గతంలో ప్రభుత్వం సర్వే నిర్వహించి బాధితులకు ప్యాకేజీ కింద రూ.94 కోట్ల ప్రతిపాదనలు సిద్ధం చేసినప్పటికీ, అందులో రూ.61 కోట్లు మాత్రమే మంజూరు కాగా, మిగిలిన రూ.33 కోట్ల కోసం గత మూడేళ్లుగా బాధితులు అధికారుల చుట్టూ తిరుగుతూనే ఉన్నారని తెలిపారు. ఈ నిధులను వెంటనే విడుదల చేసి, అర్హులైన ప్రతి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.గతంలో పునరావాసం కల్పిస్తామని ప్రభుత్వం ఎన్నో హామీలు ఇచ్చినా అవి కార్యరూపం దాల్చకుండా కేవలం ప్రకటనలకే పరిమితమయ్యాయని ఆయన విమర్శించారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి గుండెగాం గ్రామానికి శాశ్వత పునరావాసం కోసం సమగ్ర సర్వే నిర్వహించి, అర్హులైన ప్రతి కుటుంబాన్ని గుర్తించి, పెండింగ్‌లో ఉన్న నిధులను వెంటనే విడుదల చేసి, పునరావాస ప్రక్రియను కాలపరిమితితో ప్రారంభించాలని డిమాండ్ చేశారు.పునరావాస ప్రాంతంలో ఇళ్లు, రహదారులు, తాగునీరు,విద్యుత్, డ్రైనేజీ, పాఠశాల, ఆరోగ్య కేంద్రం, ప్రజా రవాణా తదితర అన్ని మౌలిక వసతులు పూర్తిస్థాయిలో కల్పించాలని కోరారు. ప్రభుత్వం ఇకనైనా స్పందించకపోతే గుండెగాం ప్రజలతో కలిసి శాంతియుత, ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం, కలెక్టరేట్ వద్ద ఆందోళనలు చేపడతాం. అవసరమైతే ఈ ప్రజా సమస్యను సెక్రటేరియట్ వరకు తీసుకెళ్లి న్యాయం కోసం పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తాం. గుండెగాం ప్రజలకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆపేది లేదు. అని నామత్కర్ నవీన్ స్పష్టం చేశారు.ప్రజల ప్రాణాలు, భద్రత, భవిష్యత్తు ప్రభుత్వ బాధ్యత — గుండెగాం గ్రామానికి వెంటనే శాశ్వత పునరావాసం కల్పించాలి.



# పండ్లను కోసిన తర్వాత ఎంతసేపట్లో తినాలి..?

**పండ్లు మన ఆరోగ్యానికి ఎంత మంచివో మనందరికీ తెలుసు. డాక్టర్లు సైతం ఆహారంలో పండ్లను చేర్చుకోవాలని చెబుతారు. కానీ చాలా మంది పండ్లను కోసి కొన్ని గంటల తర్వాత తింటారు. అయితే కోసిన తర్వాత ఎంతసేపట్లో తినాలో తెలుసుకోవడం చాలా ముఖ్యం. లేకపోతే అది మన శరీరం పై చెడు ప్రభావాన్ని చూపుతుంది.**

పండ్లు మన శరీరానికి మంచివని అందరికీ తెలుసు. ప్రతిరోజ పండ్లను తినడం ఆరోగ్యానికి మంచిది. విటమిన్లు, మినరల్స్, యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ వంటివి పండ్లలో సమృద్ధిగా ఉంటాయి. పండ్లు తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. ప్రతి ఒక్కరూ తమ ఆహారంలో పండ్లను చేర్చుకోవాలని వైద్యులు సూచిస్తారు. కొన్నిసార్లు మనం పండ్లను కోసి అలాగే ఉంచుతాం. ఆఫీసులు, ఏదైన ప్రయాణ సమయాల్లో కోసి తీసుకెళ్తుంటారు. కొంతమంది కోసి ఫ్రిజ్‌లో పెడతారు. కొన్ని గంటల తర్వాత వాటిని తింటారు. కానీ కోసిన పండ్లను ఎంతసేపట్లో తినాలి..? అవి ఎంతకాలం మంచిగా ఉంటాయి అనేది చాలా మందికి తెలియదు. ఇవి తెలుసుకోవడం చాలా ముఖ్యం.

### పండ్లు తినడానికి సరైన సమయం ఏమిటి?

పండ్లను ఏ సమయంలో తిన్న మంచిదేనని నిపుణులు అంటున్నారు. అయితే కొన్నింటిని ఉదయం ఖాళీ కడుపుతో, మరికొన్నింటిని రాత్రి వేళలో తినకూడదని చెబుతారు. ఏదైనా సరే మితంగా తీసుకుంటే ఆరోగ్యానికి మంచిదని అంటున్నారు.

### కోసిన తర్వాత ఎంతసేపట్లో తినాలి..?

కోసిన వెంటనే పండ్లు చెడిపోవు. కానీ వాటిని ఎంత త్వరగా తింటే అంత మంచిది. నిజానికి కోసిన పండ్లలో ఇన్ఫెక్షన్ ప్రమాదం పెరుగుతుంది. వేసవి, వర్షాకాలం సూక్ష్మజీవుల పెరుగుదలకు ఉత్తమ సమయాలు. కోసిన పండ్ల వల్ల ఇన్ఫెక్షన్ ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ఎక్కువసేపు నిల్వ చేయకుండా వీలైనంత త్వరగా వాటిని తినాలి. పండ్ల నుండి అన్ని పోషకాలను పొందడానికి వాటిని కోసిన అరగంటలోపు తినడం ఎల్లప్పుడూ మంచిదని అంటున్నారు.



## ఈ ఆహారాలను తీసుకోవడం వల్ల
# కిడ్నీలు శుభ్రం, ఆరోగ్యం

మన శరీరంలో ఎప్పటికప్పుడు ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను కిడ్నీలు మూత్రం ద్వారా బయటకు పంపిస్తాయి. దీంతో శరీరంలో వ్యర్థాలు పేరుకు పోకుండా ఉంటాయి. ఆరోగ్యంగా ఉంటాము. అయితే మనం పాటించే ఆహారపు అలవాట్లు, జీవనశైలి, దీర్ఘకాలిక వ్యాధులు, వాడే మందులు వంటి కారణాల వల్ల మన కిడ్నీల పనితీరు మందగిస్తుంది. దీంతో వ్యర్థాలను కిడ్నీలు సరిగ్గా బయటకు పంపలేకపోతాయి. దీని వల్ల దీర్ఘకాలంలో శరీరంలో వ్యర్థాలు పేరుకుపోతాయి. ఇవి అనేక వ్యాధులను కలగజేస్తాయి. అందువల్ల కిడ్నీలను మనం ఆరోగ్యంగా ఉంచుకోవాలి. కిడ్నీలు ఎప్పటికప్పుడు వ్యర్థాలను బయటకు పంపిస్తూ శుభ్రంగా ఉండాలి. అప్పుడే మనం ఆరోగ్యంగా ఉంటాం. అయితే పలు రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల కిడ్నీలను శుభ్రంగా, ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. దీని వల్ల ఇతర వ్యాధులు రాకుండా కూడా అడ్డుకోవచ్చు.

### కొబ్బరినీళ్లు, యాపిల్ సైడర్ వెనిగర్..

కొబ్బరినీళ్లను రోజూ తాగడం వల్ల శరీరానికి ఎంతో మేలు జరుగుతుంది. దీని వల్ల శిరోజాలు, చర్మం సురక్షితంగా, ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే కిడ్నీ సమస్యలు రాకుండా అడ్డుకోవచ్చు. కిడ్నీలు శుభ్రంగా మారుతాయి. కొబ్బరినీళ్లలో ఉండే ఎలక్ట్రోలైట్స్ కిడ్నీలను సురక్షితంగా ఉంచుతాయి. అలాగే కిడ్నీల ఆరోగ్యానికి యాపిల్ సైడర్ వెనిగర్ కూడా పనిచేస్తుంది. రోజూ ఉదయం పరగడుపునే ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో ఒక టీస్పూన్ యాపిల్ సైడర్ వెనిగర్ కలిపి తాగుతుంటే కిడ్నీలు క్లీన్ అయి ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే బరువు తగ్గేందుకు కూడా ఇది ఎంతగానో పనిచేస్తుంది. షుగర్, కొలెస్ట్రాల్ స్థాయిలను సైతం అదుపులో ఉంచుతుంది. ఇక కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచేందుకు గాను పలు పండ్లు కూడా సహాయం చేస్తాయి. స్ట్రాబెర్రీలు, చెర్రీలు, యాపిల్స్, క్రాన్ బెర్రీలు, ద్రాక్ష, పైనాపిల్ వంటి పండ్లను తింటుంటే మేలు జరుగుతుంది.

### ఈ ఆహారాలు కూడా అవసరమే..

అరటి పండ్లు, నారింజ పండ్లలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది శరీరంలోని సోడియం స్థాయిలను తగ్గిస్తుంది. దీని వల్ల కిడ్నీలు శుభ్రంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే కాలిఫ్లవర్, క్యాబేజీ, ఎరుపు రంగు క్యాప్సికం, ముల్లంగి వంటి కూరగాయలను తింటున్నా కూడా కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. కోడిగుడ్డు తెల్ల సొన, స్కిన్ లెస్ చికెన్, చేపలు, ఆలివ్ ఆయిల్, వెల్లుల్లి, ఉల్లిపాయలు వంటి ఆహారాలను కూడా తీసుకోవచ్చు. అయితే కిడ్నీలు ఎల్లప్పుడూ శుభ్రంగా, ఆరోగ్యంగా ఉండేందుకు గాను ఆహారంలో ఉప్పు తీసుకోవడం తగ్గించాలి. సోడియం తక్కువగా ఉండే ఆహారాలను తినాలి. మద్యం సేవించడం, పొగ తాగడం మానేయాలి. ఆకుకూరలు, కూరగాయలను, పండ్లను తినేందుకు అధిక ప్రాధాన్యతను ఇవ్వాలి. అలాగే రోజూ నీళ్లను తగిన మోతాదులో తాగాలి. ఇలా ఆహారపు అలవాట్లను పాటిస్తుంటే కిడ్నీలు శుభ్రంగా ఆరోగ్యంగా ఉంటాయి.

### బీట్ రూట్, నిమ్మరసం..

మనం బీట్‌రూట్‌ను అప్పుడప్పుడు తింటుంటాం. కానీ బీట్‌రూట్‌ను రోజువారి ఆహారంలో కచ్చితంగా భాగం చేసుకోవాలి. బీట్ రూట్‌లో పొటాషియం, నైట్రేట్లు, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి కిడ్నీలను శుభ్రం చేసి ఆరోగ్యంగా ఉంచుతాయి. రోజూ ఒక కప్పు బీట్ రూట్ ముక్కలను తింటుండాలి. లేదా ఒక కప్పు బీట్ రూట్ జ్యూస్‌ను అయినా తాగవచ్చు. దీని వల్ల కిడ్నీల ఆరోగ్యం మెరుగు పడుతుంది. అలాగే కిడ్నీల ఆరోగ్యానికి నిమ్మ రసం కూడా ఎంతగానో పనిచేస్తుంది. నిమ్మ రసంలో విటమిన్ సి ఉంటుంది. కిడ్నీ స్టోన్లు ఏర్పడకుండా రక్షిస్తుంది. అదేవిధంగా అల్లం రసం కూడా ఎంతగానో మేలు చేస్తుంది. రోజూ ఉదయం పరగడుపునే అల్లం రసాన్ని ఒక టీస్పూన్ మోతాదులో తాగుతుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది.



# పొద్దునే ప్రొటీన్ ఫుడ్

పొద్దున నిద్ర లేచిన వేళా విశేషమే రోజంతటినీ నిర్ణయిస్తుంది. పొద్దునే మన టిఫిన్లలో ఇడ్లీ, పోహా, ఉప్మా, ఆలూ పరాఠా లాంటివి ప్రధానంగా ఉంటాయి. ఇవన్నీ కార్బొహైడ్రేట్లతో నిండి ఉంటాయి. కానీ ఆరోగ్యానికి అత్యవసర పోషకమైన ప్రొటీన్ ఉండదు. అయితే, ఉపాహారం నుంచే 20 గ్రాముల ప్రొటీన్ అందేలా చూసుకుంటే మంచిది. అలాగని ప్రొటీన్ పౌడర్ల మీద ఆధారపడకూడదు. ఆహారంలో కొన్ని చిన్న మార్పులు చేసుకుంటే సరిపోతుంది. పొద్దునే ఆరగించడానికి ప్రొటీన్లతో సమృద్ధమైన టిఫిన్లు కొన్నిటి గురించి తెలుసుకుందాం.
శరీర విధులు సాఫీగా సాగాలంటే ప్రొటీన్లు సమృద్ధిగా ఉన్న ఆహారం తీసుకోవాలి. శరీర కణజాలం, కండరాలు, ఎముకలు, చర్మం, వెంట్రుకలు, గోళ్ల నిర్మాణంలో ప్రొటీన్లు కీలకంగా నిలుస్తాయి. ఎంజైముల విడుదలలో ఇవి కీలకపాత్ర పోషిస్తాయి. అంతేకాదు ప్రొటీన్లు మన రోగ నిరోధక వ్యవస్థలో అంతర్భాగం. ప్రొటీన్లు తీసుకుంటూ తగినంత వ్యాయామం చేస్తే ఆరోగ్యకరమైన జీవితం సొంతమవుతుంది. ప్రొటీన్లు శరీరానికి మాత్రమే కాదు మెదడు పనితీరుకు కూడా అండగా నిలుస్తాయి.

### పల్లీలు కూరగాయలతో క్వినోవా ఉప్మా

ఓ కప్పు క్వినోవాలో 8 గ్రాముల ప్రొటీన్లు ఉంటాయి. దీనికి కూరగాయలు, కరివేపాకు, ఓ టేబుల్ స్పూన్ వేయించిన పల్లీలు, పచ్చి బఠాణీలు కలపాలి. ఉడికించిన శనగలతో సలాడ్ తీసుకుంటే మొత్తం 22 గ్రాముల ప్రొటీన్లు దొరుకుతాయి. ఒక్క క్వినోవా ఉప్మా, కూరగాయలు, పల్లీల నుంచే 17 గ్రాముల ప్రొటీన్లు లభిస్తాయి.

### శనగపిండి టోస్ట్, టోఫు బుర్జి

రెండు బ్రెడ్ పకోడీలు (శనగపిండితో చేసినవి) తీసుకోవాలి. దీనికి 75 గ్రాముల టోఫు బుర్జీ జతచేయాలి. టమాటాలు, పసుపు, జీలకర్ర కలపాలి. దీని ద్వారా 23 గ్రాముల ప్రొటీన్లు లభిస్తాయి.

### రాజ్మా పరాఠా, కప్పు పెరుగు

మామూలుగా రాజ్మా లంచ్‌కే అనుకుంటారు. కానీ ఓ కప్పు రాజ్మాను ఉడికించి ముద్దగా చేసుకోవాలి. దాన్ని పరాఠా స్టఫ్‌గా వాడుకోవాలి. ఇలా చేస్తే 15 గ్రాముల ప్రొటీన్ దొరుకుతుంది. దీన్ని పుదీనా, సైంధవ లవణం కలిపిన హంగ్ కర్డ్ (నీళ్లు తీసేసిన పెరుగు)లో అద్దుకుని తినేయాలి.

### సత్తు పరాఠా, ఉడికించిన గుడ్డు, బటర్ మిల్క్

సత్తు అంటే వేసవి పానీయం మాత్రమే కాదు. 100 గ్రాముల సత్తులో 20 గ్రాముల ప్రొటీన్లు ఉంటాయి. కాబట్టి, కొద్దిగా నెయ్యి వేసి సత్తు పరాఠా చేసుకోవాలి. తినే వాళ్లయితే దీంతోపాటు ఓ ఉడికించిన గుడ్డు తినాలి. గ్లాసెడు బటర్ మిల్క్ తాగాలి. రెండు మోస్తరు సత్తు పరాఠాల నుంచి 14 గ్రాములు, ఉడికించిన గుడ్డు నుంచి 6 గ్రాములు, బటర్‌మిల్క్ నుంచి 2 గ్రాములు.. మొత్తంగా 22 గ్రాముల ప్రొటీన్లు లభిస్తాయి.

### మూంగ్‌దాల్ చిల్లా పనీర్ ఫిల్లింగ్

ఒక్కో చిల్లా (దోశ లాంటిది)లో 5 6 గ్రాముల ప్రొటీన్లు ఉంటాయి. వీటిలో నింపే 50 గ్రాముల తురిమిన పనీర్ నుంచి 9 గ్రాముల ప్రొటీన్లు లభిస్తాయి. రెండు చిల్లాలను ఓ కప్పు పెరుగుతో లాగించేయాలి. పెరుగుతో లభించే 5 గ్రాములతో కలుపుకొని మొత్తం 26 గ్రాముల ప్రొటీన్లు లభిస్తాయి.

### మొలక పెసర్లు ఓట్స్ చీలా

ఇది కూడా దోశలా చేసుకునేదే. అరకప్పు ఓట్స్‌లో 5 గ్రాముల ప్రొటీన్ దొరుకుతుంది. దీన్ని ఓ కప్పు పెసర మొలకలతో కలిపితే మరో 14 గ్రాములు లభిస్తాయి. దీనికి కాస్త శనగపిండిని జోడిస్తే మరో 2 గ్రాములు మొత్తంగా 21 గ్రాముల ప్రొటీన్లు దొరుకుతాయి.





# దుమ్మురేపుతున్న టాక్సిక్..

రాకింగ్ స్టార్ యశ్ నటించిన లేటెస్ట్ సినిమా 'టాక్సిక్: ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్అప్స్'. ఈ సినిమా కోసం ప్రేక్షకులు ఈగర్ గా ఎదురుచూస్తున్నారు. ఇక ఈ రోజు ప్రపంచ వ్యాప్తంగా విడుదలయ్యింది. బుధవారం (ఆగస్టు 26) ఈ సినిమా పెద్ద ఎత్తున థియేటర్లలో రిలీజ్ అయ్యింది. కాగా ఈ సినిమా ప్రీమియర్స్ మొదలయ్యాయి. భారతీయ భాషలతో పాటు ఇంగ్లిష్ లోనూ ఈ సినిమా రిలీజ్ కానుండడం విశేషం. దీంతో మొదటి రోజు టాక్సిక్ సినిమాకు వచ్చే కలెక్షన్లు, రికార్డులపై అప్పుడే చర్చ జరుగుతోంది. తెలుగు రాష్ట్రాల్లోనూ పెద్ద ఎత్తున టాక్సిక్ మూవీ థియేటర్లలో రిలీజ్ కానుంది. ఇక సినిమా ప్రీమియర్స్ చూసిన ఆడియన్స్ సినిమాపై తమ అభిప్రాయాన్ని సోషల్ మీడియాలో తెలుపుతున్నారు. సినిమా అదిరిపోయిందని, యష్ ఇరగదీశాడని కొందరు సోషల్ మీడియాలో తెలుపుతున్నారు. ఇంకొందరు మరోలా తమ అభిప్రాయాన్ని తెలుపుతున్నారు. ఈ మూవీలో యష్ స్క్రీన్ ప్రెజెన్స్ అద్భుతంగా ఉందని.. యష్ రెండు క్యారెక్టర్స్ లో తన నటనతో మైండ్ బ్లాంక్ చేశాడని అంటున్నారు.



# 'స్పిరిట్'కు A సర్టిఫికెట్ ఖాయమా?

రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా సంచలన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తెరకెక్కిస్తున్న అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం 'స్పిరిట్' మరోసారి టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఇప్పటికే ఈ భారీ ప్రాజెక్ట్‌పై అభిమానుల్లో, సినీ ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఉండగా.. తాజాగా సందీప్ రెడ్డి వంగా చేసిన వ్యాఖ్యలు ఆ అంచనాలను మరింత పెంచేశాయి.తాజాగా జరిగిన 'రోమాంచకం' మూవీ ట్రైలర్ లాంచ్ కార్యక్రమంలో 'స్పిరిట్' సెన్సార్ సర్టిఫికేషన్‌పై సందీప్ రెడ్డి వంగా ఆసక్తికర వ్యాఖ్యలు చేసినట్లు సమాచారం. ఈ సినిమాకు 'A' సర్టిఫికెట్ వచ్చే అవకాశం ఉందని ఆయన స్పష్టం చేయడంతో సోషల్ మీడియాలో దీనిపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. సందీప్ రెడ్డి వంగా అంటేనే ఎలాంటి కాంప్రమైజ్ లేకుండా తన కథను తెరపై చూపించే దర్శకుడిగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. 'అర్జున్ రెడ్డి', 'కబీర్ సింగ్', 'యానిమల్' చిత్రాలతో తనదైన మేకింగ్ స్టైల్‌ను ప్రేక్షకులకు పరిచయం చేశారు. ముఖ్యంగా పాత్రల్లోని తీవ్ర భావోద్వేగాలు, రా నేచర్, పవర్‌ఫుల్ క్యారెక్టరైజేషన్స్ ఆయన సినిమాలకు ప్రధాన బలంగా నిలుస్తుంటాయి. ఇప్పుడు అదే తరహాలో కాకుండా మరింత ఇంటెన్స్‌గా 'స్పిరిట్'ను తెరకెక్కించబోతున్నారనే చర్చ జరుగుతోంది. కథకు అవసరమైన యాక్షన్, ఎమోషన్స్ విషయంలో ఎలాంటి రాజీ పడకుండా సందీప్ రెడ్డి వంగా తనదైన శైలిలో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో ఈ సినిమా కేవలం సాధారణ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా కాకుండా.. ప్రభాస్ కెరీర్‌లో మరో విభిన్నమైన చిత్రంగా నిలిచే అవకాశాలున్నాయని అభిమానులు భావిస్తున్నారు. 'స్పిరిట్'లో ప్రభాస్ ఓ పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నట్లు ఇప్పటికే ప్రచారం జరుగుతోంది. భారీ యాక్షన్‌తో పాటు బలమైన ఎమోషనల్ డ్రామా కూడా ఈ కథలో కీలకంగా ఉండబోతుందని తెలుస్తోంది. ప్రభాస్ మాస్ ఇమేజ్‌కు, సందీప్ రెడ్డి వంగా రా మేకింగ్ స్టైల్‌కు కలయికగా వస్తున్న ఈ సినిమా పాన్ ఇండియా స్థాయిలో భారీ అంచనాలు ఏర్పరచుకుంది. ముఖ్యంగా ప్రభాస్‌ను సందీప్ రెడ్డి వంగా ఎలా ప్రజెంట్ చేయబోతున్నారు? ఆయన పాత్రలో ఎలాంటి కొత్త కోణాలు చూపించబోతున్నారు? అన్న ఆసక్తి అభిమానుల్లో నెలకొంది. భారీ స్థాయిలో తెరకెక్కుతున్న 'స్పిరిట్' ప్రస్తుతం షూటింగ్ దశలో ఉంది. ఈ సినిమాను 2027 మార్చిలో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలనే లక్ష్యంతో చిత్రబృందం పనిచేస్తున్నట్లు సమాచారం.

# నాగార్జున 100వ సినిమాపై భారీ అప్డేట్.. ఫ్యాన్స్ ఫుల్ ఖుష్..!




టాలీవుడ్ కింగ్ నాగార్జున కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న 100వ చిత్రం ప్రస్తుతం సినీ వర్గాల్లో భారీ చర్చకు దారితీస్తోంది. తాత్కాలికంగా 'కింగ్ 100' అనే వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ సినిమాకు తమిళ దర్శకుడు రా. కార్తిక్ దర్శకత్వం వహిస్తున్నారు. నాగార్జున కెరీర్‌లో మైలురాయిగా నిలవనున్న ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజా సమాచారం ప్రకారం నాగార్జున పుట్టినరోజును పురస్కరించుకుని ఆగస్టు 29న 'కింగ్ 100' ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేసేందుకు చిత్రబృందం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఈ గ్లింప్స్‌తో పాటు సినిమా అసలు టైటిల్‌ను కూడా ప్రకటించే అవకాశం ఉందనే ప్రచారం జరుగుతోంది. అంతేకాదు, సినిమా విడుదల తేదీపై కూడా కీలక ప్రకటన రావచ్చని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 'కింగ్ 100' ఒక పక్కా కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్నప్పటికీ, కథలో ప్రధానంగా తండ్రీ-కూతుళ్ల మధ్య ఉండే భావోద్వేగ బంధం కీలకంగా ఉండనున్నట్లు సమాచారం. అదే సమయంలో సాధారణ స్థాయి నుంచి ఉన్నత స్థాయికి ఎదిగే వ్యక్తి ప్రయాణాన్ని చూపించే రాగ్స్ టు రిచెస్ అంశం కూడా కథలో ప్రధాన ఆకర్షణగా ఉంటుందని టాక్ వినిపిస్తోంది. కమర్షియల్ ఎలిమెంట్స్, కుటుంబ భావోద్వేగాలు, ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు ఒక వ్యక్తి జీవిత ప్రయాణాన్ని మిళితం చేసి దర్శకుడు రా. కార్తిక్ ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో నాగార్జునకు ఇది ఆయన గత చిత్రాలకు భిన్నమైన పాత్రగా నిలవనుందనే అంచనాలు ఉన్నాయి.

# ఘనంగా "చిరంజీవి" మూవీ ప్రీ రిలీజ్



కికు యనమల, కశిష్ ఖాన్ జంటగా నటిస్తున్న సినిమా "చిరంజీవి". ఈ చిత్రంలో ఈశ్వరి రావు, తనికెళ్ల భరణి, శ్రీకాంత్ భరత్, వైవా రాఘవ ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాను కికు ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ పై దీప్తి నడిమింటి నిర్మిస్తున్నారు. శుభ సాయి వెంకట్ దర్శకత్వం వహిస్తున్నారు. "చిరంజీవి" సినిమా ఈ నెల 28న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు హైదరాబాద్ లో ఈ సినిమా ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాక్టర్ రాజీవ్ మాట్లాడుతూ ఈ నెల 28న మా సినిమా రిలీజ్ కు వస్తోంది. తెలుగు ఆడియెన్స్ తెలుగు సినిమాలను చూసేందుకు ప్రాధాన్యత ఇస్తారని భావిస్తున్నా. ఈ చిత్రానికి కికు అన్నీ తానై చూసుకున్నాడు. కొత్తదనం నిండిన సినిమాగా కికు "చిరంజీవి" మీ అందరినీ ఆకట్టుకుంటుంది. అన్నారు. హీరో కికు యనమల మాట్లాడుతూ మా సినిమా ఈవెంట్ కోసం టైమ్ కేటాయించి మా కోసం వచ్చిన అతిథులకు థ్యాంక్స్ చెబుతున్నాం. మా చిత్రంలో అవకాశాన్ని ముఖ్యమని భావించి పనిచేసి ఇప్పుడు ప్రమోషన్స్ కు కూడా రాని వాళ్లను చూస్తుంటే బాధగా ఉంది. మా సినిమా ప్రమోషన్ ను ఏపీలోని పలు ప్రాంతాల్లో చేశాను. అక్కడ రెస్పాన్స్ చాలా బాగా వచ్చింది. హైదరాబాద్ లో ఒక కాలేజ్ వాళ్లు మాత్రం ఈవెంట్ కు పర్మిషన్ ఇస్తామని చెప్పి ఇవ్వలేదు. దాంతో మాకు సమయం వృథా అయ్యింది. కొన్ని థియేటర్స్ లో మా సినిమా ఫ్లెక్సీలను తీసేసి మరో పెద్ద సినిమా ఫ్లెక్సీలు పెడుతున్నారు. అది డబ్బింగ్ మూవీ. ఆ సినిమాకు ప్రాధాన్యత ఇవ్వండి తప్పు లేదు కానీ మన స్ట్రెట్ తెలుగు సినిమాను ఎందుకు సపోర్ట్ చేయరు అని అడుగుతున్నా. మన సినిమాలకు పక్క రాష్ట్రాల్లో ప్రాధాన్యత ఇవ్వరు, సపోర్ట్ చేయరు. ఇక్కడ తెలుగులో కూడా తెలుగు సినిమాకు సహకరించకుంటే ఎలా. ఎవరు సపోర్ట్ చేయకున్నా మేము భయపడము. మా కంటెంట్ మీద నమ్మకం ఉంది. తమ సినిమాల మీద నమ్మకం ఉన్న కొత్త వాళ్లు ఎవరైనా భయపడకుండా ఇండస్ట్రీకి రండి. మీ కంటెంట్ మిమ్మల్ని నిలబెడుతున్నా. ప్రసన్న గారు, ఫోటో కె ప్రసాద్ లాంటి వాళ్లు మా సినిమాకు ఎంతో సహకారం అందించారు. ఈ నెల 28న థియేటర్స్ లోకి వస్తున్న మా చిరంజీవి సినిమా ఒక కొత్త కాన్సెప్ట్ తో మిమ్మల్ని ఆద్యంతం ఆకట్టుకుంటుంది. అన్నారు.



# ఈ పద్ధతి ఎప్పుడు మారుతుంది?

బాలీవుడ్ కథానాయిక కృతిసనన్ నటించిన రక్షాబంధన్ వాణిజ్య ప్రకటన వివాదాస్పదమైంది. ఓ కుక్కకు రాఖీ కడుతూ కురచ దుస్తుల్లో కనిపించడంతో సోషల్ మీడియాలో ఆమెపై ట్రోల్స్ వెల్లువెత్తాయి. మన సంస్కృతికి విరుద్ధంగా ఆమె ప్రవర్తన ఉందని, సోదరుడికి కట్టే రాఖీని కుక్కకు కట్టడం ఏంటని నెటిజన్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. కథానాయిక కంగనారనౌత్ సైతం కృతిసనన్ వస్త్రధారణపై ఆగ్రహం వ్యక్తం చేసింది. మహిళలు ధరించడానికి ఎన్నో సంప్రదాయ వస్త్రాలు ఉండగా బికినీ ధరించి రాఖీ కట్టడమేంటని కంగనా ప్రశ్నించింది. తాజాగా ఈ విమర్శలపై కృతిసనన్ స్పందించింది. మహిళలు ధరించే దుస్తులను సంస్కృతి, సంప్రదాయాల పట్ల ఆమెకున్న గౌరవానికి ముడిపెట్టే పద్ధతి ఎప్పుడు మారుతుందని ప్రశ్నించింది. 'ఫ్యాషన్ అనేది ఎన్నో ఏళ్లుగా మార్పు చెందుతున్నది. కానీ ఇప్పటికీ మహిళా గౌరవాన్ని ఆమె దుస్తుల్లోనే కొలుస్తున్నారు. పండగల ఔన్నత్యం మనం ధరించే దుస్తుల్లో ఉండదు. సంస్కృతి, సంప్రదాయాలు మహిళల హృదయాల్లో ఉంటాయి. ఆమె ధరించే దుస్తుల్లో కాదు' అని కృతిసనన్ పేర్కొన్నది.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.